సంపుటి-9, సంచిక-3
15వ శాసనసభ
సమావేశము-VIII

వెల : రూ. 17-00
14 మార్చి, 2022
సోమవారం
(శక సంవత్సరము - 1943
ఫాల్గుణ - 12)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం	పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00ని.లకు)	1
2.	గౌరవ సభాపతిచే ప్రకటనలు	1
	a) సాధారణ బడ్జెట్‌పై చర్చించేందుకు పార్టీలకు సమయం కేటాయించుట గురించి	
	b) కోత ప్రతిపాదనల స్వీకరణ	
3.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు, సభా కార్యక్రమం	2 - 43
4.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	43 - 44
5.	సభా కార్యక్రమం	44 - 50
6.	ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్	51
7.	సభా కార్యక్రమం	52 - 64
8.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట	64 - 66
	a) The Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022.	
	b) The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022.	
	c) The Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022.	
9.	2022-23 సంవత్సరపు సాధారణ బడ్జెట్‌పై చర్చ	66 - 84
10.	సభ వాయిదా (మ.గం.2.53ని.లకు)	85

J.NO. 42-134

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ః

గౌరవ సభాపతి	ః	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	ః	శ్రీ కోన రఘుపతి

శాసనమండలి అధికారులు ః

కార్యదర్శి	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ ఎం.విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె.భారతి
		శ్రీమతి డి.విజయ కుమారి
		శ్రీమతి జి.భారతలక్ష్మి
		శ్రీ ఆర్.శ్రీనివాసరావు
		శ్రీమతి వై.వి.రజని
		శ్రీ వి.విశ్వనాథం
		శ్రీ ఎం.ఈశ్వరరావు
		శ్రీమతి ఎన్. ఇందిరా కుమారి
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీమతి ఆర్.ఎస్.శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

సోమవారం, మార్చి 14, 2022

* * *

(సభ ఉదయం గం. 9.00 గంటలకు ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: I would like to make some announcements.

ANNOUNCEMENTS

1. I am to announce to the House that keeping in view the numerical strength of Political Parties in the House and Under Rule-152(1) of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and as per the earlier practices and traditions of the House and after going through the previous records, 120 minutes time has been allotted for General Discussion on Budget out of which 100 minutes has been allotted to Treasury Benches and 17 minutes has been allotted to Opposition party and 3 minutes has been allotted to Janasena Party.

2. I am to announce to the House that Cut Motions on the Demands for Grants for Budget 2022-2023 will be received by the Secretary to State Legislature upto 05.00 P.M. today.

Now Question No.1542(11)

(రాష్ట్రంలో వేలాది మంది మరణిస్తున్నారు, వెంటనే వాయిదా తీర్మానం తీసుకోండి 'మద్యపాన నిషేధం ఏమయ్యింది జగన్ రెడ్డి', 'రాష్ట్రంలో విచ్చల విడిగా నాటుసారా', 'కల్తీసారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే' అని రాసి ఉన్న ప్లకార్డులతో ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

(కల్తీ సారా తాగి 25మంది చనిపోయారు సార్ అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

అనౌన్స్ చేస్తాను ఆగండి. అచ్చెన్నాయుడు గారు....

(ఇది చాలా అత్యవసరమైనది సార్ అని ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులతో పోడియం వద్దకు వస్తూ అభ్యంతరం వ్యక్తం చేశారు)

అచ్చెన్నాయుడు గారు మీరు ఒక నోటీసు ఇచ్చి, ఇప్పుడే చెప్పమంటే సభ చెప్పదు. ఎప్పుడు తీసుకోవాలో నేను చెబుతాను.

జగనన్న సంపూర్ణ గృహ హక్కు

ప్రశ్న నెం.1542 (11)

సర్వశ్రీ అచ్చెన్నాయుడు కింజరాపు, రామకృష్ణబాబు వెలగపూడి, పి.జి.వి.ఆర్.నాయుడు, మంతెన రామ రాజు, అశోక్ బెందాళం– ఎం.ఎల్.ఏ.లు

గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

ఎ)ఓటిఎస్ క్రింద పక్కా గృహాల యజమానుల నుండి సేకరించిన మొత్తం జిల్లావారీ వివరాలేమిటి?

బి) ఓటిఎస్ క్రింద జారీ చేసిన ధృవ పత్రాలను రుణాల మంజూరు కోసం బ్యాంకులు తిరస్కరిస్తున్నాయా?

సి) ఓటిఎస్ క్రింద వసూళ్లను ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా?

డి) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రి (శ్రీ చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు) సమాధానం

ఎ) 2022, ఫిబ్రవరి వరకు ఓటిఎస్ క్రింద పక్కా గృహాల యజమానుల నుండి సేకరించిన మొత్తానికి సంబంధించిన జిల్లా వారీ వివరాలను అనుబంధం-I లో సమకూర్చడమయింది.

బి) లేదండీ.

సి) స్వభావ రీత్యా ఇది స్వచ్ఛంద పథకం మరియు 2022, ఫిబ్రవరి వరకు 9,84,615 మంది వ్యక్తులు ఈ పథకం ప్రయోజనాలను వినియోగించుకున్నారు.

డి) పథకం ప్రయోజనాల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.(అనుబంధం- II)

“జగనన్న సంపూర్ణ గృహ హక్కు” గురించి శాసనసభ్యులు శ్రీ అచ్చెన్నాయుడు కింజరాపు మరియు నలుగురు ఇతర శాసనసభ్యులు ఇచ్చిన శాసనసభ ప్రశ్న నెం.1542కు సంబంధించిన సమాధానానికి అనుబంధం

అనుబంధం-I

ఓటిఎస్ క్రింద పక్కా గృహాల యజమానుల నుండి సేకరించిన మొత్తానికి సంబంధించిన జిల్లా వారీ వివరాలు:

వరుస సంఖ్య	జిల్లాపేరు	లబ్ధిదారుల సంఖ్య	సేకరించిన మొత్తం
1	అనంతపురం	56993	30615633
2	చిత్తూరు	87548	509774567
3	తూర్పు గోదావరి	131645	412261755
4	గుంటూరు	101440	257459528

5	కృష్ణా	87935	189623764
6	కర్నూలు	58024	255792821
7	ప్రకాశం	92557	279946094
8	ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు	74540	317883323
9	శ్రీకాకుళం	59027	203793178
10	విశాఖపట్నం	45392	231515923
11	విజయనగరం	42363	124444694
12	పశ్చిమ గోదావరి	113491	166034373
13	వైఎస్ఆర్ కడప	33660	127090858
	మొత్తం	984615	3381806510

అనుబంధం–II

పథకం యొక్క ప్రయోజనాలుః

1.నామమాత్రపు మొత్తం చెల్లింపుపై మొత్తం రుణం మాఫీ. లబ్ధిదారుడు నివసిస్తున్న గృహంపై ఉచిత కమతం హక్కును పట్టా కల్పిస్తుంది. ఈ రోజు వరకు లబ్ధిదారుడు ఆస్తిని మాత్రమే అనుభవిస్తున్నాడు. కానీ ఇంటి స్థలంపై సంపూర్ణ హక్కు లేదు. ఈ పథకం భూమిపై అట్టి హక్కులను కల్పించాలని ఉద్దేశిస్తుంది.

2. రిజిస్ట్రేషన్ శాఖలో అమ్మకం గానీ, తనఖా గానీ లేదా చట్టబద్ధంగా బహుమతిగా గానీ ఇవ్వడానికి ఇబ్బందులు లేని లావాదేవీలకు పట్టా వీలు కల్పిస్తుంది.

3. ఈ పథకం క్రింద పట్టాను జారీ చేసినప్పుడు ఎటువంటి లింక్ డాక్యుమెంట్‌ను సమర్పించాల్సిన అవసరం లేదు.

4. గ్రామ/వార్డు సచివాలయం స్థాయిలోనే లబ్ధిదారుని పేరిట రిజిస్ట్రేషన్ చేయడమవుతున్నది. ఈ పథకం క్రింద సబ్–రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లవలసిన అవసరాన్ని తొలగించడమయింది.

5. భూమిని 22–ఎ జాబితా నుండి తొలగించడమవుతుంది. తద్వారా భూమి యొక్క తదుపరి లావాదేవీలపై ఎటువంటి ఆంక్షలు ఉండవు.

6. ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం అవసరమైన ఆవశ్యక రుసుములన్నింటినీ ప్రభుత్వం మాఫీ చేసింది.

('కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే', 'జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం' అని రాసి ఉన్న ప్లకార్డులతో ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Please go back.

(కల్తీసారా తాగి 25 మంది చనిపోయారు అని ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు.)

మీరు వెళ్లి కూర్చోండి. No argument. Please take your seats.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మీకు ఈ క్వశ్చన్ కావాలా, వద్దా? హౌసింగ్‌పై మీరు క్వశ్చన్ వేశారు. దానికి మంత్రి గారు రిప్లై ఇచ్చారు. ఆ క్వశ్చన్‌లో మీరు పార్టిసిపేట్ చేస్తున్నారా, లేదా?

(ప్రతిపక్షసభ్యులచే నినాదాలు కొనసాగింపు)

(సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే, ఏమైంది, ఏమైంది మద్యపాన నిషేధం అంటూ ప్రతిపక్షసభ్యులు పోడియంలోకి వచ్చి నినాదాలు చేస్తుండగా, మార్షల్స్ సభలోకి ప్రవేశించి గౌరవ సభాపతి స్థానం వద్దకు ప్రతిపక్ష సభ్యులు రాకుండా అడ్డుగా నిలిచారు)

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా, సారాయి గురించి, మద్యపాన నిషేధం గురించి వాళ్లు మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటారు. మద్యపాన నిషేధం ఎత్తివేసి దానిని మరలా రాష్ట్రంలో ఏరులై పారించి ప్రతీ ఊరిలో బెల్టు షాపులు పెట్టిన వాళ్లు ఈ రోజు మద్య నిషేధం గురించి మాట్లాడుతున్నారు.

(ప్లకార్డులతో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగింపు)

మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. జంగారెడ్డిగూడెంకు సంబంధించిన అంశంపై పూర్తి సమాచారంతో వాళ్లకు సమాధానం ఇస్తాం. వారు గత రెండు రోజుల నుంచి క్వశ్చన్ అవర్ అయిన తరవాత వాయిదా తీర్మానం ఇస్తున్నారు. కానీ సభాసంప్రదాయాలు పాటించడం లేదు. కానీ ఈ రోజు ఉద్దేశపూర్వకంగా చంద్రబాబునాయుడు గారు జంగారెడ్డిగూడెం వెళుతున్నారని రాజకీయం చేస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

జంగారెడ్డిగూడెంలో ఏం జరిగిందనే దానిపై మా దగ్గర పూర్తి స్థాయిలో సమాచారం ఉంది. వాళ్లు దానిని రాజకీయం కోసం వాడుకోవాలని చూస్తున్నారు. దానిపైన సభకు తప్పనిసరిగా సమాధానం తెలియజేస్తామని చెబుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

అయ్యా కూర్చోండి.

(సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అని రాసి ఉన్న ప్లకార్డులు చేతబూని వెల్, పోడియంలో నిలబడి ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మినిస్టర్ గారు మాట్లాడండి.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI) : అధ్యక్షా, ఈ రోజు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ....(మైక్ కట్ చేయబడింది)

(సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అని ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు చేతబూని పోడియంలో నిలబడి నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

(మద్యపాన నిషేధం చెయ్యలేని ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలి అని ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు చేతబూని పోడియంలో నిలబడి నినాదాలు చేయసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, మీద్వారా ప్రతిపక్ష పార్టీ వాళ్లకు అప్పీల్ చేస్తున్నాం. ప్రతి రోజూ ప్రొద్దున్నే సభను డిస్టర్బ్ చేస్తూ సభ సాగకుండా..వాళ్ల క్వశ్చన్స్ ఆన్సర్ చెయ్యడానికి వచ్చినప్పుడు కూడా వాళ్లు వినరు. సమాధానాలతో మంత్రులు రెడీగా ఉన్నప్పుడు వాళ్లు వినరు. సరైన పద్ధతిలో చర్చకు ఒప్పుకుందాం అంటే వాళ్లు దానిని అడ్డుకుంటారు. వాళ్లకు కేవలం సభను డిస్టర్బ్ చెయ్యడం తప్ప వేరే ఆలోచన ఉన్నట్లు కనపడడం లేదు. ఈ రోజు ప్రతి ప్రశ్నకు సమాధానాలతో మంత్రులంతా రెడీగా ఉన్నారు. వాళ్ల ప్రశ్నలకు అర్థం లేదని వాళ్లకే తెలుసు. ఏదో ఒక విధంగా సభను డిస్టర్బ్ చెయ్యాలి, తద్వారా పబ్లిక్ అటెన్షన్ క్యాచ్ చెయ్యాలనే ఉద్దేశం తప్ప వేరే కనపడడం లేదు. మీ ద్వారా వాళ్లకు అప్పీల్ చేస్తున్నాము. దయచేసి వాళ్ల స్థానాలకు వారు వెళితే సభలో ఒక క్రమ పద్ధతిలో చర్చిద్దాం. ఇక్కడ పాలకవర్గం ప్రతి ఒక్కటి చర్చించడానికి రెడీగా ఉంది. ఒక క్రమ పద్ధతిలో చర్చిద్దామని తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే వెల్ మరియు పోడియంలలో నినాదాల కొనసాగింపు)

ఉ.9.10

(అప్పటికే పోడియం వద్ద, గౌరవ సభాపతి స్థానం వద్ద ఉన్న టీడీపీ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

(సభాపతి స్థానం వద్ద, పోడియం పైన ఉన్న టీడీపీ సభ్యులకు మధ్యలో మార్షల్స్ అడ్డుగా నిలబడ్డారు)

(నువ్వెవరు మార్షల్స్‌ని మూవ్ చేయడానికి, నీకేమి రైట్ ఉందని, స్పీకర్ గారేమన్నా యాక్షన్ తీసుకోమన్నారా, మీకేమి హక్కు ఉంది అని డా.నిమ్మల రామానాయుడు చీఫ్ మార్షల్‌తో అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి కూర్చోండి. Please go to your seats. మీరు సభాపతి స్థానం వద్దకు వస్తారా? నేను యాక్షన్ తీసుకుంటాను. మీరు సభాపతి స్థానం వద్దకు రాకూడదు. That is part of your duty. You go and sit there. స్పీకర్ చైర్ మీదకు వచ్చి కూర్చుంటారా? మీకేమైనా అర్థమవుతుందా? మీకేమైనా తలకాయ పనిచేస్తోందా? మీరెళ్లి కూర్చోండి. ప్రతి రోజూ మీకిది అలవాటైంది. స్పీకర్ స్థానం వద్దకు వచ్చి చర్చిస్తారా? కూర్చోండయ్యా? Marshals are also part and parcel of the Assembly. When the Speaker Chair is being pulled by somebody else, it is their duty to protect the Speaker.

(మద్య నిషేధం చేయలేని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి, సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అని రాసివున్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

The House is adjourned for five minutes.

(The House then adjourned at 9.11 am)

ఉ.10.20

(స్వల్ప విరామానంతరం సభ ఉదయం గం.10.25 ని.లకు ప్రారంభమైనది.)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

MR.SPEAKER: Question No.1510 (12) Minister for Exports.

Question No.1510 (12)

ఎగుమతుల వృద్ధిరేటు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
8వ సమావేశం

ప్రశ్న నెం: 1510 (12)

సర్వశ్రీ
కాకాని గోవర్ధనరెడ్డి,
పొన్నాడ వెంకట సతీష్ కుమార్,
గుడివాడ అమర్‌నాథ్,
ముద్దిశెట్టి వేణుగోపాల్,
వసంత వెంకట కృష్ణప్రసాద్,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన పరిశ్రమలు & వాణిజ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేస్తారా :

ఎ) కోవిడ్ – 19 మరియు ఆర్థిక మందగమనంలో కూడా రాష్ట్ర ఎగుమతుల వృద్ధిరేటు పెరిగిన విషయం వాస్తవం కాదా ?

బి) అయితే, ఎగుమతులలో రాష్ట్రం యొక్క స్థానం ఎంత ?

సి) 2019 జూన్ నుండి ఇప్పటి వరకు ఎగుమతి చేసిన వస్తువుల మొత్తం పరిమాణం ఎంత ;

డి) రాష్ట్ర ఎగుమతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

డా. సీదిరి అప్పలరాజు గారు

సమాధానం

ఎ) అవునండి,

రాష్ట్ర ఎగుమతుల వృద్ధిరేటు 2020-21 లో 2 బిలియన్ యుఎస్ డాలర్లు పెరిగింది. ఇది గత సంవత్సరం పెరుగుదల కంటే 13.5 శాతం ఎక్కువ

వరుస సంఖ్య	సంవత్సరం	యుఎస్‌డాలర్లలో విలువ	రూపాయలలో విలువ
1.	2017-18	13 బిలియన్లు	83,971.00 కోట్లు
2.	2018-19	14.1 బిలియన్లు	98,410.00 కోట్లు
3.	2019-20	14.8 బిలియన్లు	1,04,829.00 కోట్లు
4.	2020-21	16.8 బిలియన్లు	1,24,745.00 కోట్లు

మూలం : డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్ (డిజిసిఐఎస్) కోల్‌కతా

బి) 16.8 బిలియన్ యుఎస్ డాలర్ల (రూ.1,24,745.00 కోట్లు) విలువతో మొత్తం భారతీయ ఎగుమతుల్లో 5.8 శాతం వాటాను అందిస్తూ రాష్ట్రం తన ర్యాంకును 2019-20లో 7వ స్థానం నుండి 2020-21 లో 4వ స్థానానికి మెరుగుపరచుకుంది.

సి) ఎగుమతి చేయబడిన వస్తువుల విలువ వివరాలు దిగువ పట్టికలో ఉన్నాయి.

వరుస సంఖ్య	సంవత్సరం	యుఎస్ డాలర్లు బిలియన్లలో విలువ	భారతీయ రూపాయలు కోట్లలో విలువ
1.	2019 జూన్ నుండి 2020 మార్చి వరకు	12.00	85,665.00
2.	2020 - 21	16.80	1,24,745.00
3.	2021 ఏప్రిల్ నుండి 2021 నవంబర్ వరకు	22.88	1,69,404.00
4.	మొత్తం	51.68	3,79,814.00

డి) రాష్ట్రంలోని ఎగుమతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఈ చర్యలను చేపడుతున్నది.

I. రాష్ట్రంలోని 13 జిల్లాలన్నీ జిల్లా ఎగుమతి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాయి.

II. రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక ప్రతి జిల్లా నుండి (జెట్టి రంగాలు మరియు ఆశా రంగాలు) ఉత్పత్తులను గుర్తించింది మరియు రంగాల కోసం లక్ష్యాలను 2025 వరకు ఏర్పాటు చేయడమయింది మరియు ప్రత్యేకమైన ఎగుమతి విధానం ఖరారులో ఉంది.

III. వ్యవసాయ ఎగుమతులను పెంపొందించడానికి, కీలక మౌలిక సదుపాయాలు మరియు నాణ్యమైన టెస్టింగ్ ల్యాబ్‌ల మద్దతు కోసం ఒక ప్రత్యేక ఆహార ప్రాసెసింగ్ విధానాన్ని విడుదల చేయడమయింది.

IV. జిల్లా స్థాయిలో పారిశ్రామికవేత్తల సహాయానికి ఏపిటిపిసిలో ప్రత్యేకించిన ఎగుమతి సదుపాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడమయింది.

V. విజయవాడలో రాష్ట్రస్థాయి ట్రేడ్ కార్నివాల్ (వాణిజ్య ఉత్సవ్)ను నిర్వహించడమయింది. అక్కడ జ్ఞాన మార్పిడి కోసం ఎగుమతిదారులు మరియు సంభావ్య ఎగుమతిదారులతో పరస్పర చర్చలు జరపడానికి మరియు జిల్లాస్థాయిలో ఎగుమతి అవకాశాలపై అవగాహనను కల్పించడానికి జిల్లా స్థాయిలో కూడా ఇపిసిలు, ఎగుమతి సంస్థలను ఏర్పాటు చేయడమయింది.

VI. రాష్ట్రానికి సంబంధించిన వాణిజ్య గణాంకాలు, ఉత్పత్తుల మార్కెట్‌లు, ఎగుమతి ధోరణులపై ప్రపంచ వార్తలను సమకూర్చిన వాణిజ్య వార్తా లేఖను ప్రచురించడమయింది.

VII. ఎగుమతిదారుల కోసం మ్యాచ్ మేకింగ్‌ను సులభతరం చేయడానికి, కొనుగోలుదారులను కనుగొనడానికి రాష్ట్రం యుఏఇ కాన్సులేట్, ఇజ్రాయేల్, కువైట్ మరియు వియత్నాం రాయబార కార్యాలయాలతో చర్చలు జరుపుతుంది.

VIII. ఎగుమతులను పెంచే 9 ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి పరచడం ద్వారా రూ. 1000 కోట్ల విలువైన 4.5 టన్నుల చేపలు మరియు రొయ్యల క్యాచ్‌లను అదనంగా రాష్ట్రం అభివృద్ధి చేస్తున్నది.

IX. ఉత్పత్తులను ఆన్‌లైన్‌లోకి తీసుకురావడానికి మరియు వారి గ్లోబల్ లాజిస్టిక్స్ సరఫరా పరంపరను వినియోగించుకోవడానికి ఇ-కామర్స్ దిగ్గజాలను ఆకర్షించాలని రాష్ట్రం ఉద్దేశిస్తున్నది.

X. ఎగుమతి సంసిద్ధతను పెంచడం కోసం ఉత్పత్తి వారీగా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి పంట అనంతర నష్టాలను తగ్గించడానికి మరియు డేటా విశ్లేషనాత్మకత కోసం సిబిఐసితో, విజ్ఞాన బదిలీ కోసం ఏపిఇడిపతో రాష్ట్రం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడానకి రాష్ట్రం చర్చలు జరుపుతున్నది.

XI. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెస్ చేయడానికి ఎఫ్‌డిఐతో సహా పెట్టుబడులను ఆకర్షించడానికి జిల్లాల వారీగా వ్యూహాత్మక నివేదికను రూపొందించడంలో రాష్ట్రానికి సహాయం చేయడానికి ఎగ్జిమ్ బ్యాంకుతో రాష్ట్రం క్రియాశీలక సంప్రదింపులు కూడా జరుపుతున్నది.

XII. ఎగుమతుల డేటాను తగువిధంగా అప్‌డేట్ చేస్తూ ఎగుమతుల అవకాశాలను మార్గదర్శకం చేయడానికి మరియు అన్వేషించడానికి జిల్లా పారిశ్రామిక ఎగుమతి ప్రోత్సాహక కమిటీలో డిజిఎఫ్‌టి ప్రతినిధిని చేర్చారు.

XIII. ఎగుమతిదారులకు విజ్ఞాన ఆధార వనరుగా వ్యవహరించడానికి మరియు జిల్లాల నిర్వహణ పర్యవేక్షణకు సహాయపడడానికి కూడా ఎగుమతిదారుల జాబితాతో ప్రత్యేకించిన వాణిజ్య పోర్టల్‌ను అభివృద్ధి చేయడమవుతున్నది.

Sarvasri Kakanni Govardhan Reddy; Ponnada Venkata Satish Kumar; Vasantha Venkata Krishna Prasad; Maddisetty Venugopal; Gudivada Amarnath......

Incharge Minister for Exports.............

డా.సీదిరి అప్పల రాజు (DR. SEEDIRI APPALA RAJU): ధన్యవాదాలు అధ్యక్షా, Today's Question is whether it is a fact that the Growth Rate of Exports of the State has been increased even in Covid-19 and Economic slowdown.

Yes, Sir. The Growth rate of exports of the State has increased by 2 billion USD in 2020-21, accounting for 13.5% increase over previous year.

(ప్రతిపక్షసభ్యులు సర్వశ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వెలగపూడి రామకృష్ణ బాబు, బెందాళం అశోక్, డా.డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, గద్దె రామ మోహన్, శ్రీమతి ఆదిరెడ్డి భవాని, పయ్యావుల కేశవ్, ఏలూరి సాంబశివరావు, నిమ్మకాయల చినరాజప్ప, డా. నిమ్మల రామానాయుడు, కె.అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, వి.జోగేశ్వరరావు, మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) వారి స్థానాలను వదిలి "కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే"

"మద్యపాన నిషేధం ఏమైంది జగన్ రెడ్డి" "రాష్ట్రంలో విచ్చలవిడిగా నాటుసారా" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని పోడియం వద్దకు చేరుకుని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బుచ్చయ్య చౌదరి గారూ, you are a senior MLA, నేను చెప్పేది మీరు వినండి. You are the seniormost MLA. You know the House Business procedures. మధ్యలో ఈ విధంగా ప్రశ్నోత్తరాల సమయంలో, కొత్తగా క్రియేట్ చేసుకుని సభకు అంతరాయం కల్గించడం సబబు కాదు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి): అత్యవసరంగా అవసరమైనప్పుడు అనేకసార్లు చర్చకు తీసుకువచ్చిన సందర్భాలు ఉన్నాయి, సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఒకసారి చెప్పేది వినండి. మీరు దయచేసి మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(ప్రతిపక్ష సభ్యులచేత సభకు అంతరాయం)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రి గ్రామీణం): చాలా మంది కల్తీ మద్యం తాగి చనిపోయారు.

MR.SPEAKER: You go and sit in your places.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): రాష్ట్రంలో విచ్చలవిడిగా నాటు సారా అని పత్రికల్లో కూడా వచ్చింది సార్. (పత్రికల్లో వచ్చిన కథనపు జిరాక్స్ కాపీ ప్రచురణను గౌరవ సభాపతి స్థానం వైపు చూపిస్తూ ప్రసంగించారు)

సార్, ఈ మాటలు మేము అనలేదు. మీరు అన్నదే. సారా గురించి మీరే మాట్లాడారు. పేపర్ క్లిప్పింగ్ కూడా ఉంది, చూడండి సార్.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నాకు అన్నీ తెలుసు. మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. కూర్చుంటారా, కూర్చోరా? ఏంటి, పిచ్చి పనులు చేస్తుంటారు, మీరు? You must maintain decency. దయచేసి కూర్చోండి. నేను చెప్పేది వింటారా?

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (SRI VELAGAPUDI RAMAKRISHNA BABU) (విశాఖపట్నం తూర్పు): మీరిచ్చిన స్టేట్‌మెంటే సార్, ఇది?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నేను చెప్పేది వింటారా? When I was Minister for Excise, చాలా స్టేట్‌మెంట్లు ఇచ్చాను. అవి కూడా తీయండి.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (SRI VELAGAPUDI RAMAKRISHNA BABU): కాదు సార్. ఇప్పుడు సార్. స్పీకర్‌గా ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఎందుకయ్యా మాట్లాడతారు. వెళ్లి కూర్చోండి. అన్నీ మాట్లాడదాం. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

Please, do not come to the Podium. చాలాసార్లు చెప్పాను. Several times, repeatedly I am telling you. But you are violating the guidelines of the House. దయచేసి వెళ్లి కూర్చోండి. దేనికైనా ఒక పద్ధతి ఉంటుంది.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): అధ్యక్షా, ఈ సభలో చంద్రబాబు నాయుడు గారికి గానీ, ఆయన పార్టీకి సంబంధించిన సభ్యులకు గానీ మద్యపాన నిషేదం గురించి మాట్లాడే నైతిక హక్కు, అర్హత లేదు.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు, సభకు అంతరాయం)

మహానుభావుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు మద్యపాన నిషేధాన్ని అమలుచేస్తే, మద్యపాన నిషేధానికి తూట్లుపొడిచి ఈ రాష్ట్రంలో బెల్టుషాపులు, బార్లు, వైన్‌షాపులు, పర్మిట్ రూమ్‌లు పెట్టి భయంకరంగా మద్యాన్ని ఏరులై పారించిన దుర్మార్గుడు చంద్రబాబు నాయుడు గారు.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు, సభకు అంతరాయం)

ఉ.10.30

అధ్యక్షా, *** లేకుండా నేడు ఈ సభ్యులు మద్యపాన నిషేధం గురించి మాట్లాడుతున్నారంటే, వారికి ఆ విధంగా మాట్లాడే నైతిక హక్కు ఉందా అధ్యక్షా?

(పోడియం వద్ద మరియు పోడియం పైన గౌరవ సభాపతి స్థానం వద్ద నిలబడి ఉన్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు "మద్యనిషేధం ఏమైంది జగన్ రెడ్డి" మరియు "కల్తీసారా మరణాలు ప్రభుత్వ హత్యలే" అని రాసి ఉన్న ప్లకార్డుల చేతబూని నినాదాలను కొనసాగిస్తూ సభకు అంతరాయం కలిగించారు.)

(సభలో తీవ్ర అంతరాయం)

*** Expunged as ordered by the Chair

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): ఈ రాష్ట్రంలో మద్యపానం వల్ల చనిపోయిన ప్రతి వ్యక్తి ఉసురు చంద్రబాబు నాయుడుకి తగులుతుంది. ఈ రాష్ట్రంలో బెల్టుషాపులను రద్దు చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు. ఈ రాష్ట్రంలో వైన్ షాపులకు గతంలో అక్రమంగా ఇచ్చిన పర్మిషన్లను రద్దు చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు. గతంలో ఈ రాష్ట్రంలో బార్లను రద్దుచేస్తే ఈ *** చంద్రబాబు నాయుడు, *** పదవి నుంచి దిగి పోయే ముందు 2018వ సంవత్సరంలో వాటిని ఐదు సంవత్సరాలకు రెన్యువల్ చేశాడు. ఆ తర్వాత ఆ అక్రమ బార్లను రద్దు చేయడం కోసం ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుందామంటే, ఐదు సంవత్సరాల వరకు పర్మిషన్ ఉంటే ఎలా రద్దు చేస్తారని ఆ బార్ల యజమానులు కోర్టుకు వెళ్లారు. ఈ *** చంద్రబాబు నాయుడు వల్ల నేడు ఆ బార్లన్నీ ఈ రాష్ట్రంలో ఇంకా నడుస్తున్నాయి. ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ***చంద్రబాబు వంటి ***నాయకత్వంలో ఉన్న ఈ పార్టీ సభ్యులు వచ్చి సభలో ఈ విధంగా ప్రవర్తిస్తున్నారంటే వారందరినీ ఏమి చేయాలని అడుగుతున్నాను.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు పేదవాడికి మద్యం అందుబాటులో ఉండకూడదని ధరలు పెంచితే, ఆ రేట్లను తగ్గించి ప్రజలకు మద్యం అందుబాటులో ఉండే విధంగా చేయాలని నిరసనలు, ధర్నాలు చేసిన *** వీరు. బహిరంగ సభల్లో మద్యం బ్రాండ్ల పేర్లు చెప్పి వాటిని ప్రోత్సహించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఈ డ్రామా అంతటికీ కారణం "ఈనాడు" సంస్థల అధినేత రామోజీరావు. ఈనాడు రామోజీరావుకు ***లేకుండా *** లేకుండా పెద్ద వయస్సు వచ్చిందనే కనీస జ్ఞానం కూడా లేకుండా ఎక్కడో సహజంగా చనిపోయిన మరణాలను తీసుకొచ్చి మద్యం వల్ల, అక్రమ సారా వల్ల చనిపోయారని ఈనాడు దినపత్రికలో రాస్తే, ఈ *** చంద్రబాబు నాయుడు తెల్లారే సరికి బయలుదేరి అక్కడకు వెళ్లాడు. ఏదైనా మాట్లాడితే *** లేకుండా వెక్కి వెక్కి ఏడుస్తాడు. ఎందుకు ఏడుస్తున్నాడో కూడా తెలియదు. రాజకీయాల కోసం ఆడవాళ్లను కూడా అడ్డం పెట్టుకోవడానికి, మద్యాన్ని ప్రోత్సహించడానికి అలవాటు పడిన ***. ఈ సభ సజావుగా నడవాలంటే ఈ చంద్రబాబు నాయుడి డ్రామాలో భాగస్వాములైన వీరందరినీ కూడా సస్పెండ్ చేసి బయటకు పంపాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

("కల్తీసారా మరణాలు – ప్రభుత్వ హత్యలే" అంటూ పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH)(పెడన): అధ్యక్షా, ఎవరు ఎక్కడ చనిపోతారు, ఆ శవాల వద్దకు వెళ్లి ఏడవాలి, శవ రాజకీయాలు చేయాలి, శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా, సహజ మరణాలను ప్రభుత్వానికి అంటగట్టే విధంగా నేడు చంద్రబాబు నాయుడు గారు బయటకు వెళ్లి ప్రవర్తిస్తున్నారు. మద్యపాన నిషేధానికి తూట్లు పొడిచి, ఊరూ, వాడా బెల్టుషాపులను తెరిచిన వీళ్లా మద్యపాన నిషేధం గురించి మాట్లాడేది?

*** Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీరు కూర్చోండి.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH): అధ్యక్షా, ఎవరో ఎక్కడో చనిపోతే వాటి గురించి నేడు ఒక సీరియల్‌గా ఈనాడు దినపత్రికలో వ్రాశారు. దూబగుంటలో జరిగిన ఒక కార్యక్రమంలో రోశమ్మ గారు మద్యపాన నిషేధం కార్యక్రమానికి శ్రీకారం చుడితే దాని గురించి వ్రాసిన ఈనాడు పత్రిక రామోజీ రావు గారు నేడు సహజ మరణాలను తీసుకువచ్చి ప్రభుత్వాన్ని కించపర్చాలని శవ రాజకీయాలు చేస్తున్నారు. నేడు ఇక్కడ సస్పెండై చంద్రబాబు నాయుడు గారితో పాటు వీళ్లంతా కూడా బయటకు వెళ్లాలనే ఉద్దేశంతో పోడియం వద్దకు వచ్చారు. ఇవన్నీ కూడా ప్రజలందరూ చూస్తున్నారు.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు ప్రతి రోజూ నిర్వహించిన సమీక్షల్లో నిన్న ఎంత మద్యాన్ని అమ్మడం జరిగిందో, ఎంత ఆదాయం వచ్చిందో, వారికి ఎంత వచ్చిందని చూసుకున్న ఇటువంటి దుర్మార్గులు ఈ రోజు మద్యపాన నిషేధంపై మాట్లాడడానికి అర్హులు కాదు. వీళ్లను తప్పనిసరిగా సస్పెండ్ చేయాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీరు కూర్చోండి.

("ముఖ్యమంత్రి గారు రాజీనామా చేయాలి" అంటూ పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ శవరాజకీయాలకు పేటెంట్‌లా తయారైంది. ఈ జన్మలో చంద్రబాబు నాయుడు గారికి గానీ, తెలుగుదేశం పార్టీ సభ్యులకు గానీ కనీసం బుద్ధి, జ్ఞానంభగవంతుడు ప్రసాదించే పరిస్థితి కనిపించడం లేదు. గోదావరి పుష్కరాల్లో 29 మంది చనిపోవడానికి కారణమై తప్పు జరిగిందని ఇప్పటికి కూడా చెప్పలేని తెలుగుదేశం పార్టీ నాయకులకు మాట్లాడితే శవ రాజకీయాలు చేయడం అనేది ఒక అలవాటుగా మారింది. పచ్చ పత్రికలు వ్రాయడం, ఇక్కడ పిచ్చి మాటలు వాగడం అనేది పరిపాటి అయిపోయింది. ఎందుకు ఇంత దుర్మార్గంగా ప్రవర్తిస్తారు? ఆ పచ్చ పత్రికలు ఏవో వ్రాస్తే, వీళ్లు ఇక్కడకు వచ్చి ఏదో పిచ్చిగా ప్రచారం చేస్తారు. సభా గౌరవాన్ని దిగజారుస్తున్నందుకు వీరిపై చర్య తీసుకోండి. ఏదో రకంగా ప్రతి రోజూ హెడ్‌లైన్లలో కన్పించాలని, ఈ ప్రభుత్వాన్ని చాలా దుర్మార్గంగా కించపర్చాలనే కుట్రతో వీళ్లు ముందుకు వెళుతున్నారు. ఇంటికి ఒక బెల్ట్‌షాపును పెట్టి, ఇంటింటికీ త్రాగించి, పర్మిట్ రూములు పెట్టి వారు గతంలో లిక్కర్‌ను అమ్మడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంత దుర్మార్గంగా చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు.

(గౌరవ సభాపతి స్థానం వద్దనే పోడియం మీద నిలబడి నినాదాలు చేస్తున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్లకార్డు కాగితాలను చింపి గాలిలోకి విసిరేయగా, ఆ కాగితపు ముక్కలు గౌరవ సభాపతిపై పడ్డాయి.)

(సభలో అంతరాయం)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, మీకు గుర్తుందో, లేదో? మీరు కూడా ఆ రోజు అక్కడే ఉన్నారు. ఎన్.టి. రామారావు గారు ఆనాడు మద్యనిషేధాన్ని అమలులోకి తీసుకువస్తే, అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యనిషేధానికి తూట్లు పొడిచి, ఆ కంపెనీలతో కుమ్మక్కై, ఈ రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకున్న నాయకుడు చంద్రబాబు నాయుడు. ఆనాటి నుంచి ఈనాటి వరకూ మద్యం అనేది తెలుగుదేశం పార్టీకి ఒక ఆదాయ వనరుగా కనిపిస్తుంది. వారిలాగే మిగిలిన వారు కూడా ఉన్నారనుకుని బురద తీసుకొచ్చి మా ప్రభుత్వంపై చల్లే కార్యక్రమం చేస్తున్నారు. సిగ్గు, శరం, చీము, నెత్తురు ఏమీ లేకుండా వీరంతా ప్రవర్తిసున్నారు. మిమ్మల్ని కూడా కించపరిచే విధంగా మీపై కూడా వారు కాగితాలను విసురుతున్నారు.

("ముఖ్యమంత్రి – రాజీనామా చేయాలి" అంటూ పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) ఏంటయ్యా, ఈ సంస్కృతి? స్పీకర్ పోడియం మీదకు వచ్చి కాగితాలు వేస్తారా? మీకు అసలు సంస్కారం ఉందా? మీరు గౌరవసభ్యులా?

(సభలో తీవ్ర అంతరాయం)

ఉ.10.40

(అప్పటికే గౌరవ సభాపతి వద్దకు ప్రతిపక్ష సభ్యులు చేరి ఉన్నారు.)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి కూర్చోండి.. ఏంటి ఈ సంస్కృతి? పేపర్స్ చింపి పైన వేస్తారా? ఏంటీ మీ సంస్కృతి .. మీరు గౌరవ సభ్యులేనా ? ఏమి మాట్లాడుతున్నారు.. కూర్చోండి. అబ్బయ్యచౌదరి గారు మాట్లాడండి.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY)(దెందులూరు): అధ్యక్షా, ప్రభుత్వంతో ఏదో ఒక విధంగా గొడవ పడాలనే ప్రతిపక్ష సభ్యులు సభకు వచ్చారు. మద్య నిషేధం గురించి మాట్లాడుతున్నారు.. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి అయితే మద్యపాన నిషేధం అమలు చేశారో.. ఆ ముఖ్యమంత్రి గారి నుండి పదవిని లాక్కొని రాష్ట్రంలో తిరిగి మద్యాన్ని ప్రవేశపెట్టారు. మేము ప్రతి విషయాన్ని నాడు నేడుగా చెప్పుకుంటాము. గత ప్రభుత్వంలో ఒక అధికారిక మద్యం షాపు ఉండి, ఆ షాపు పరిధిలో సుమారు 10 అనధికారిక మద్యం షాపులుండేవి. గత ప్రభుత్వంలో 4,380 అధికారిక మద్యం షాపులు ఉంటే.. అనధికారిక మద్యం షాపులు (బెల్ట్ షాపులు) 45 వేలు ఉండేవి.

(ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 2,984 మద్యం షాపులు మాత్రమే ఉన్నాయి. ఎక్కడా బెల్టు షాపులు లేవు, ఆ ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారిది. 2018-2019 సంవత్సరంలో 384లక్షల మద్యం పెట్టెల అమ్మకాలు జరుగగా 2020-2021 సంవత్సరంలో121లక్షల మద్యం పెట్టెల అమ్మకాలు జరిగాయి. బీరు అమ్మకాలతో పోల్చి చూసినప్పటికీ 2018-2019 సంవత్సరంలో 277లక్షల పెట్టెలు అమ్మకాలు జరుగగా, 2020-2021 సంవత్సరంలో కేవలం 56లక్షల కేసులు మాత్రమే అమ్మకాలు జరిగాయి. ఈ రోజు ప్రతిపక్ష సభ్యుల వ్యవహారం గమనించినట్లైతే శ్మశానంలో కాటికాపరి శవాలను లెక్కించుకున్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

(సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అంటూ పోడియం వద్ద నున్న ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు.)

జంగారెడ్డి గూడెంలో జరిగిందేమిటి? ఈ సభలో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతుందేంటో మీరు అడగండి అధ్యక్షా. జంగారెడ్డి గూడెంలో జరిగిన మరణాలు సహజ మరణాలే. అక్కడ ఎవరు చనిపోయినా సారా సేవిత మరణాలుగా లెక్క కడుతున్నారు. జంగారెడ్డి గూడెంలో 18 మంది చనిపోగా, అందులో ముగ్గురు మాత్రమే నాటుసారా త్రాగి మరణించినట్లు తెలిసింది. మేము వెళ్లే సరికి ఆ మరణించిన ముగ్గురులో ఇద్దరికి అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. ఒక్కరిని ప్రభుత్వం వెంటనే శవ పరీక్షలకు పంపించింది. గౌరవ ప్రతిపక్ష సభ్యులు దొంగ లెక్కలు చెబుతున్నారు.

మరణాల విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారిని జంగారెడ్డి గూడేనికి పంపించింది. గత ప్రభుత్వంలో ఉండే మద్యం షాపులు, మద్యం విక్రయాలు, ప్రస్తుతం ఉన్న మద్యం షాపులు, మద్యం విక్రయాలపై మాట్లాడాల్సిందిగా తమ ద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. అధికారం చేపట్టిన వెనువెంటనే అక్టోబర్ నెల1వ తేదీ నుండి 45వేల అనధికారిక మద్యం షాపులను తొలగించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారిది. గతంలో రంపచోడవరంలో జీలుగు కల్లు త్రాగి మరణించారు. ఆ మరణంపై నిజనిర్ధారణ కమిటీ విచారణకు వెళ్లగా ఆ విచారణలో తేలిన నిజమేమంటే.. జీలుగు కల్లు త్రాగి చనిపోయిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు వంతల రాజేశ్వరి గారి సోదరుడని తేలింది. అంతా వారే చేస్తారు. ప్రస్తుతం జంగారెడ్డి గూడెంలో కూడా ఈ తెలుగుదేశం నాయకులే రాజకీయ ప్రయోజనాలకోసం చేసి ఉంటారని నాకు అనుమానం కలుగుతోంది.

(పోడియం మీద ఉన్న ప్రతిపక్ష సభ్యులు నాటు సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే.. స్పీకర్ ఏకపక్ష వైఖరి నశించాలి అంటూ నినాదాలు కొనసాగింపు)

ఈ రోజు చంద్రబాబు నాయుడు గారు శవ రాజకీయాలు చేస్తూ జంగారెడ్డి గూడెంకు వెళుతున్నారు. అక్కడ జరిగిన సంఘటన ఒకటి కాగా, వారు మాట్లాడేది మరొకటి. సభను అడ్డుకుంటూ

సభ్యుల హక్కులకు భంగం కలిగిస్తున్నందున గౌరవ ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): శ్రీమతి ఆర్. కె. రోజా ..

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA)(నగరి): అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు వారి సభ్యులకు పచ్చ కార్డులు ఇచ్చి సభకు పంపించారు. అందులో ఎంత నిజము ఉందో వారికి తెలుసు కనుకనే ఆ కార్డులు పట్టుకోలేక, చింపి గాలిలో విసురుతున్నారు. గత ప్రభుత్వంలో మద్యం పాలసీ ఏవిధంగా ఉంది, ఇప్పుడు ఏ విధంగా ఉందో ఆలోచించుకోవాలని గౌరవ ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. 2014 జూన్ 08వ తేది చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఆయన చేసిన ముఖ్యమైన ఐదు సంతకాల్లో బెల్టు షాపుల ఎత్తి వేత కూడా ఒకటి. కాని వారి ఐదు సంవత్సరాల పరిపాలనలో 45వేల బెల్టు షాపుల ఏర్పాటుకు తోడ్పడ్డారు. ఆయన చేసిన సంతకాన్ని అమలు చేసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని మనం అర్థం చేసుకోవాలి. చంద్రబాబు నాయుడు గారు మద్యం సిండికేట్‌లతో చేతులు కలిపి మహిళల పసుపు-కుంకుమలతో, మహిళల జీవితాలతో చెలగాటం ఆడారన్నది ఈ రాష్ట్రంలోని ప్రతి మహిళ గుర్తుపెట్టుకునే ఉంది. అందుకే ఆ ప్రభుత్వాన్ని తరిమికొట్టారని ఈ సందర్భంగా గౌరవ ప్రతిపక్ష సభ్యులు తెలుసుకోవాలి. వారి ప్రభుత్వంలో ఇంటింటికీ మినరల్ వాటర్ అందించారో లేదో కాని ఇంటింటికీ క్వార్టర్ బాటిల్ అందించారు. చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో సుమారు ఆరు వేల పాఠశాలలను మూసివేశారు. 40 వేలకు పైగా బెల్ట్ షాపులు తెచ్చారు. బార్ లైసెన్స్‌లు ప్రతి సంవత్సరం ప్రభుత్వం రెన్యువల్ చేయాల్సి ఉండగా, 2017 సంవత్సరంలోనే మద్యం కాంట్రాక్టర్లతో చేతులు కలిపి 2022వ సంవత్సరం వరకు బార్ లైసెన్స్‌లను పునరుద్ధరించారు. ఏటిఎంల్లో డబ్బు ఉండకపోవచ్చు కాని వారి పరిపాలనా కాలంలో మాత్రం ఎల్లవేళలా మద్యం అందుబాటులోకి తెచ్చారు. 2014 నుండి ఐదు సంవత్సరాలలో 75వేల కోట్ల మద్యాన్ని ఏరులై పారించి ఈ రాష్ట్రాన్ని దుర్గతి పట్టించారు. వారు మద్యం గురించి మాట్లాడుతుంటే స్వర్గీయ ఎన్‌టిఆర్ గారి ఆత్మ క్షోభిస్తుంది. మహిళల జీవితాలను మెరుగు పరిచేందుకు ఎన్‌టీఆర్ గారు మద్యపాన నిషేధాన్ని తీసుకొస్తే ఆ ముఖ్యమంత్రికి వెన్నుపోటు పొడిచి అధికారాన్ని లాక్కున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపాన నిషేధాన్ని ఎత్తివేశారు. తెలుగుదేశం ప్రభుత్వం మద్యాన్ని ఏరులై పారించింది నిజం కాదా అని అడుగుతున్నాను. అందుకే కదా రాష్ట్రంలోని మహిళలంతా తెలుగుదేశం పార్టీని ఓడించి ఇంటికే పరిమితం చేశారు.

ఉ.10.50

(అప్పటికే పోడియం వద్ద మరియు గౌరవ సభాపతి స్థానం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అని రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకుని "కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ

హత్యలే అని, మద్యం వ్యాపారం చేస్తున్న ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ" నినాదాలు చేయసాగారు)

మద్యాన్ని ఏరులై పారించే ఆడవాళ్ల జీవితాలతో చెలగాటమాడినందుకు ఈ రోజు మహిళలు ఛీ కొట్టి వాళ్లను ఇంట్లో కూర్చోబెడితే, ఉన్న కొంతమంది ప్రతిపక్ష సభ్యులు వచ్చి ఈ రోజు ఒక బీసీ కులానికి చెందిన వ్యక్తి సభాపతి అన్న గౌరవం కూడా లేకుండా వారి చేతిలో ఉన్న ప్లకార్డులను చించి మీమీద వేస్తున్నారంటే అలాంటి వాళ్ల సంస్కారం ఎలా ఉందో ఒకసారి మీరు గమనించాలి.

(ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగింపు)

మాటి మాటికి నేను సీనియర్ అని చెప్పుకునే చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్నప్పుడు ఏమి సాధించారని అడుగుతున్నాను? మహిళల అక్రమ రవాణాలో, మహిళలను వేధించడంలో నంబర్ వన్‌గా ఉన్నారు. అలాగే గత ఐదు సంవత్సరాల్లో మహిళలను హింసించే క్రైమ్ రేటు కూడా 11శాతం పెరిగిందని వాళ్ల ప్రభుత్వ రికార్డుల్లోనే తెలుస్తుంది. అలాగే బెల్టు షాపులు బడి, గుడి అని లేకుండా సందు సందుకు పెట్టి పేదవాడి రక్తాన్ని ఎలా పీల్చారో కూడా అందరూ చూశారు. ఇక్కడేదో చంద్రబాబునాయుడుగారిని మెప్పించడానికి సభను స్తంభింపచేయాలనే ప్రయత్నం వారు చేస్తున్నారు. ఈ సమావేశాలు రాష్ట్ర ప్రజలకు చాలా ముఖ్యమైనవి. ఈ రాష్ట్ర ప్రజల కష్టాలు దూరమయ్యే విధంగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది, ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు, ఇవన్నీ ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు. అలాగే ప్రజల సమస్యలను ప్రశ్నల రూపంలో మేము అడిగి దానికి సొల్యూషన్ వెతుక్కోవాల్సిన సమయంలో ఇలా సభా సమయాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రతిపక్షానికి బుద్ధి చెప్పాలని కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నినాదాలు కొనసాగింపు)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ముందుగా క్వశ్చన్ అవర్ ప్రారంభమయింది. ప్రతిపక్షం వాయిదా తీర్మానం ఇచ్చింది. సంప్రదాయం ప్రకారం మీరు నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్షం ఇచ్చిన వాయిదా తీర్మానం గురించి వాళ్లు పోడియం వద్దకు వచ్చారు. సభలో వాళ్ల ప్రవర్తన ఏ విధంగా ఉందో టీవీల ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ చూస్తున్నారు. వారు ఎంత బాధ్యతారాహిత్యంగా, (సభాపతి స్థానం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు చించి గౌరవ సభాపతిపై వేయడం) అదిగో చూడండి అధ్యక్షా. అదేనా సంప్రదాయం? అంటే వాళ్ల ఉద్దేశమేమంటే, చట్టసభలను వాళ్ల చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈనాడు, ఆంధ్ర జ్యోతి పేపర్లలో రోజూ ఏమి అంశాలు వేస్తున్నారు?

(ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగింపు)

వాళ్ల నాయకుడు చంద్రబాబునాయుడుగారు, వారి శాసనసభ్యులందరూ కూడా రోజూ నాలుగు అంశాలు మాట్లాడుకునే మాటలు. ఈ రోజు జగనన్న సంపూర్ణ గృహ హక్కు (ఓటీఎస్)కు సంబంధించిన ప్రశ్న తెలుగు దేశం పార్టీ సభ్యులు వేశారు. చంద్రబాబునాయుడుగారు వన్ టైం సెటిల్‌మెంట్ (ఓటీఎస్) వద్దు, అది మంచిది కాదు అని అన్నారు. కాదు, దానివల్ల మేలు జరుగుతుందని, దానికి సంబంధించిన ప్రశ్నకు రాష్ట్ర ప్రజలందరికీ సమాధానం చెప్పడానికి ప్రభుత్వం రెడీగా ఉందని చెప్పాము. మరో ప్రశ్న రైతు భరోసాకు సంబంధించి, కొంతమంది కౌలు రైతులకు రైతు భరోసా రావడం లేదని కూడా వాళ్లే వేశారు.

(ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగింపు)

లేదు, నూటికి నూరు శాతం వస్తుంది. ఎక్కడో ఒకరిద్దరికి రాకపోతే వారికి కూడా ఇవ్వాలని మా ముఖ్యమంత్రి గారు పదే పదే రైతు పక్షపాతిగా ఆయన చెబుతున్నారు. ఈ ప్రశ్న కూడా ప్రతిపక్షం వారిదే.

అదే విధంగా రాష్ట్రంలో ఉన్న పురపాలక సంఘాల్లో పొరుగు సేవల ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి కూడా ప్రశ్న వేశారు. దానికి సంబంధించి కూడా వాస్తవాలు చెప్పడానికి ప్రభుత్వం తరఫున రెడీగా ఉన్నాము.

(నినాదాలు కొనసాగింపు)

అదే విధంగా మరొక అంశానికొస్తే, రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర లేదు, రాష్ట్రంలో వరి ధాన్యం సేకరణకు సంబంధించిన ప్రశ్న, వరి ధాన్యం సేకరణ లేదని రోజూ అభూత కల్పన చేస్తూ ప్రజల్లో ఆందోళన సృష్టించే ప్రయత్నం చేస్తోన్న అంశానికి సంబంధించి అంకెలతో సహా మేము లెక్కలు చెప్పేందుకు రెడీగా ఇక్కడకు వచ్చాము. ఇవన్నీ తెలుగు దేశం పార్టీ సభ్యులు వేసిన ప్రశ్నలు. రోజూ వాళ్లు విమర్శిస్తున్న అంశాలు. వాళ్లవి సత్యదూరమైన మాటలు అని చెప్పి మేము అన్ని సాక్ష్యాలతో, అంకెలతో సహా ప్రభుత్వం తరఫున సమాధానం చెప్పడానికి రెడీగా మీ ముందుకు వచ్చాము. ఇవాళ వాళ్లు ఏమి చేస్తున్నారో చూడండి అధ్యక్షా. ఈ వాస్తవాలన్నీ ప్రజలకు తెలిసిపోతాయి, ఈనాడు, ఆంధ్ర జ్యోతి పేపర్లో వేసినవన్నీ అసత్యాలు అని ప్రజలు గుర్తిస్తారు, ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని ఈ కొత్త డ్రామాతో వారు మీ ముందుకు వచ్చారు. ఏదైనా విషయం తెలిస్తే ఆ కుటుంబాలు (జంగారెడ్డిగూడెంలో జరిగిన సంఘటనకు సంబంధించి) వచ్చి రిపోర్టు చేస్తాయి. ఆ కుటుంబాలకు సంబంధించి పోలీసులు, ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకుంటారు. చేస్తారు. దానిపై స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం కూడా రెడీగా ఉంది.

(గౌరవ ముఖ్యమంత్రి సభలోకి వచ్చారు)

(ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ నినాదాలు చేయసాగారు)

ఆ నేపథ్యంలో ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తరవాత, దానిపై వాళ్లు మాట్లాడవచ్చు. అది సంప్రదాయం.

(నినాదాలు చేస్తూ, ప్లకార్డులు చించి గౌరవ సభాపతిపై వేశారు)

చూడండి అధ్యక్షా వాళ్లు ఆ రకంగా పేపర్లు చించి మీపై వేస్తున్నారు. వాళ్లని ఏం చేయాలి? సభ అన్నా, సభాపతి అన్నా గౌరవం లేకుండా పోడియం వద్దకు వచ్చి ఈ రకంగా మీమీద పేపర్లు వేసిన వారిని ఏ విధంగా శిక్షించాలో ఆలోచించమని కోరుతున్నాను. బాధ్యత లేని ప్రతిపక్షాన్ని ఈ రాష్ట్రంలో ఇంతకంటే ఎక్కువ ప్రజలు వారిని శిక్షిస్తారు. ఎందుకంటే (ప్రశ్నోత్తరాల షీట్‌ను గౌరవ సభాపతికి చూపిస్తూ) ఇంత ప్రాధాన్యమైన అంశాలు ఇవాళ సభలో ఉన్నప్పుడు ఇలాంటి లేనిపోని అపోహలు సృష్టించి ప్రజలను డైవర్ట్ చేయడానికి, వాళ్ల అబద్ధాలు రుజువు అవుతున్న నేపథ్యంలో దాని నుండి తప్పించుకోడానికి వాళ్లు ఇలా చేయడం చాలా దురదృష్టకరం. ఒక్క క్షణం కూడా మీరు ఉపేక్షించడానికి వీలు లేదు. దీనిమీద మీరు నిర్ణయం తీసుకోండి. ఇలాంటి వారికి ఏ విధమైన శిక్ష విధించాలో సభాపతిగా మీరు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

(సభకు అంతరాయం)

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): అధ్యక్షా, బడ్జెట్ సెషన్ మొదలైన రోజు నుండి తెలుగు దేశం పార్టీ సభ్యులు ఈ సభలో ప్రవర్తిస్తున్న తీరు అత్యంత జుగుప్సాకరంగా, చాలా అవహేళనగా ఉంది. పదే పదే చైర్ మీదకు దూసుకు రావడం, వెల్‌లోకి ప్రవేశించడానికే అనుమతి లేకపోతే, చైర్ వద్దకు పదే పదే వచ్చి అవమానపర్చడం, బలహీనవర్గాలకు సంబంధించిన నాయకులని, అత్యున్నత స్థానంలో ఉన్నారన్న కనీస గౌరవం లేకుండా పదే పదే చైర్‌ను అవమానపరుస్తున్నారు. నారా చంద్రబాబునాయుడుగారి డైరెక్షన్‌లో ఈ పచ్చ దండు సమూహం పదే పదే ఈ సభలో కూర్చున్న సభ్యులందరి హక్కులను హరిస్తూ, అవమానపరుస్తున్నారు. ఈ రోజు జరిగిన సంఘటన అత్యంత దురదృష్టకరం. దేనికైనా సందర్భం ఉందా? మన రాష్ట్రానికి సంబంధించిన వాళ్లు చనిపోయి ఉంటే ఈ సభలో చర్చ జరగాలని కోరడంలో ఏమాత్రం తప్పు లేదు. కానీ, జరిగిన సంఘటనకు ముఖ్యమంత్రిగారికి లింకు పెడుతూ, ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలని, ముఖ్యమంత్రిగారు తక్షణమే దిగిపోవాలని డిమాండ్ చేయడం, వారికి ఏ హక్కు ఉండి మాట్లాడుతున్నారని మేము అడుగుతున్నాము? నిజంగానే వాళ్లు ఆ విధంగా చేయాల్సి వస్తే రాజమహేంద్రవరంలో పుష్కరాల్లో మరణాలకు ఆ రోజు నారా చంద్రబాబునాయుడుగారు కారణం కాదా అని అడుగుతున్నాము.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అలాగైతే వాళ్లు వందసార్లు రాజీనామా చేయాలి. అలాగే రాజమహేంద్రవరమే కాదు, విజయవాడ, కృష్ణా నదిలో కూడా పడవ మునిగి 26మంది చనిపోయినప్పుడు నారా చంద్రబాబునాయుడుగారు రాజీనామా చేశారా? సిగ్గు లేకుండా, నయవంచుకులైన, దోపిడీదారులైన వాళ్లు, వీధి వీధికి ఒకటి, ఇంటింటికీ ఒక బెల్టు షాపు చొప్పున పెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తాన్ని మద్యంతో నింపిన దుర్మార్గులు వాళ్లు. వాళ్లకు ఏ విధంగా హక్కు ఉందని అడుగుతున్నాము? ఈ రోజు ప్రభుత్వం తరఫున ఎంక్వైరీ జరుగుతోంది. నిజంగానే తప్పు జరిగి ఉంటే తప్పు చేసిన వాళ్లకు శిక్ష పడుతుంది. కానీ, వాళ్లు ఉదయం లేచిన దగ్గర నుంచి ఈ సభలోకి రావడం, ఏ ఒక్క చర్చ జరగనీయకపోవడం, ప్రజలకు సంబంధించిన ఏ ఒక్క సమస్యపై చర్చ జరగనీయకుండా అడ్డుకోవడం, అదేమంటే మీమీద పేపర్లు విసిరేయడం, దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. బలహీనవర్గాలకు చెందిన అత్యున్నత స్థానంలో కూర్చున్న మీలాంటి నాయకునిపై ఆ విధంగా పేపర్లు వేసి అవమానపరిస్తే, వాళ్లు ఏ విధంగా బీసీ కాలనీల్లోకి, గ్రామాల్లోకి వస్తారు? ఆ విధంగా చైర్ మీద పేపర్లు విసిరేసి అవమాన పరుస్తుంటే వాళ్లకు ఏమైనా సిగ్గు ఉందా అని అడుగుతున్నాము? జరుగుతున్న సంఘటనకు, జరిగిన సంఘటనకు, వారు చేస్తున్న విధానాన్ని ఈ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. వాళ్ల నాయకుడికి చిత్తశుద్ధి ఉంటే వాళ్లకు బుద్ధి చెప్పి, పాఠాలు నేర్పించి ఉండాల్సింది. వాళ్ల నాయకుడు ఏ విధంగా ఉన్నాడో ఈ రోజు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఆ విధంగానే సభలో ప్రవర్తిస్తున్నారు. వాళ్ల మీద మీరు తీవ్రంగా చర్య తీసుకోమని డిమాండ్ చేస్తున్నాము. తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈ సభలో కూర్చున్న సభ్యులందరి హక్కులను పదే పదే హరిస్తున్నారు కాబట్టి దయచేసి వాళ్ల మీద కఠిన చర్యలు తీసుకోమని డిమాండ్ చేస్తున్నాము.

(నినాదాలు కొనసాగింపు)

ఉ.11.00

(ప్రతిపక్షపార్టీ సభ్యులు వారి స్థానాలను వదిలి, స్పీకర్ పోడియం చుట్టూచేరి “కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే”, “మద్యం వ్యాపారం చేస్తున్న ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి” అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు.)

డా.సీదిరి అప్పల రాజు (DR. SEEDIRI APPALA RAJU): అధ్యక్షా ఈ రోజు వీళ్ళు చేస్తున్న ఈ రభస, రచ్చ ఇదంతా ఒక డ్రామా. ఒక పద్ధతి, ప్లాన్ ప్రకారం చేస్తున్నారు. చంద్రబాబుగారు వీళ్ళకు ముందే ఆదేశం ఇచ్చారు, నేను జంగారెడ్డిగూడెం బయలుదేరుతున్నాను, మీరు అసెంబ్లీకి వెళ్ళి చెయ్యాల్సిన రచ్చంతా చేసి, కాగితాలు చించేసి, సభను పూర్తిగా డిస్టర్బ్ చేసి, నా వెనకాల మీరు కూడా వచ్చేయండి, అక్కడ కూర్చుని మనందరం కలిసి నాటుసారా తాగుదామని చంద్రబాబుగారు ఇచ్చిన ఆర్డర్ ప్రకారం వీళ్ళు ఇలా చేస్తున్నారు. ఏమిటిది అధ్యక్షా? ఆ రోజు గవర్నర్ ప్రసంగం మొదలైనప్పటి నుండి వీరు చేస్తున్న రచ్చ ఏమైనా బాగుందా? సభా సంప్రదాయాలను పూర్తిగా మంటగలుపుతున్నారు.

ఈ సందర్భంగా రెండు విషయాలు చెప్పాలి. ఆ రోజు ఎన్.టి.ఆర్ గారు తీసుకువచ్చిన లిక్కర్ బ్యాన్ని, తుంగలో తొక్కిన చరిత్ర చంద్రబాబుదని అందరూ చెప్పారు. చంద్రబాబుగారు 2015లో ఉన్నతాధికారులందరినీ పిలిచి ఒక మీటింగ్ పెట్టారు. ఆ మీటింగ్లో వాళ్ళతో ఆయన మనకి ఆదాయం రావడం లేదు, ఇంకా ఆదాయాన్ని పెంచాలి, per capita liquor consumption, per capita beer consumption ఎంతో మీరు identify చెయ్యండి, దీనికోసం study చెయ్యండి అని ఒక teamని పంపించారు. అలాగనే GST వచ్చిన తరువాత చాలా గమ్మత్తైన విషయం చేశారు చంద్రాబాబుగారు. ఇవన్నీ మనం తెలుసుకోవాలి. GSTవల్ల మనకి చాలా నష్టం వస్తుంది, ఆదాయం తగ్గిపోతుంది అని ఆయన చేసిన రెండు విషయాలు మీ దృష్టిలో పెట్టాలి. ఒక సంవత్సరం వుండాల్సిన బార్ల లైసెన్స్ని 5 సంవత్సరాలకు పెంచారు. సుమారుగా 50 లక్షలకు పైబడి జనాభా ఉన్న ఏరియాలో బార్ల లైసెన్స్కి రూ.25,00,000లు వున్న ఫీజుని 2 లక్షలకు తగ్గించి, ఆ మిగిలిన అమౌంట్ని non-refundable registration fee కింద కట్టించుకున్నారు. Non-refundable registration fee కింద అన్ని బార్లనుంచి కూడా 5సంవత్సరాలకు కలిపి కట్టించుకున్న చరిత్ర చంద్రబాబుది. అలాగే కేంద్ర ప్రభుత్వం హైవేలను ఆనుకుని ఎక్కడా లిక్కర్ షాపులు ఉండకూడదని, అలా ఉన్న లిక్కర్ షాపులన్నింటినీ బ్యాన్ చెయ్యండి అని రూల్ ఇచ్చింది. ఇలాగైతే మనకు ఆదాయం తగ్గిపోతుందని, చంద్రబాబు నాయుడు హైవేల్లో కూడా అక్కడక్కడా ఇది అర్బన్ రోడ్డని, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్డని re-design చేసి ఆయా ప్రదేశాలలో 24 గంటలు మద్యం షాపులు అమ్ముకోడానికి, బీరు బాటిల్స్ పెట్టుకోడానికి, షాపింగ్ మాల్స్లో 24 గంటలు మద్యం అమ్ముకోడానికి పర్మిషన్ ఇచ్చిన ఘనమైన చరిత్ర చంద్రబాబుది. ఇంకా దారుణమైన విషయమేమిటంటే వాళ్ళ మంత్రితో బీరు, ఆల్కహాల్ అనేవి ఎనర్జీ డ్రింకులు అని ప్రచారం చేసిన నీచమైన చరిత్ర కూడా చంద్రబాబుదే. మద్యపానం గురించి గాని, మద్యపాన నిషేధం గురించి గానీ వాళ్ళకి మాట్లాడే హక్కు ఎక్కడ ఉంది అధ్యక్షా? ఈ రాష్ట్రంలో State Enforcement Bureau (SEB) తీసుకొచ్చి వచ్చి చాలా stringentగా అక్రమ మద్యాన్ని, illicit liquorని అరికట్టడానికి ఈ ప్రభుత్వం చేస్తున్న చిత్తశుద్ధి చర్యలని, ప్రశ్నించే అధికారం గానీ, అవకాశం గానీ వాళ్ళకి లేదని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రజలకు తెలియచేయాలి అనుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): The House is adjourned for tea break)

(The House then adjourned at 11.04 a.m.)

మ.12.30

(తేనేటి విరామనంతరం సభ తిరిగి మ.12.39నిమిషాలకు ప్రారంభమయింది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: The remaining questions are deemed to have been answered.

YSR RYTHU BHAROSA TO TENANT FARMERS

LAQ No.1543(13) **Notice given by**

Dr. Nimmala Rama Naidu, MLA.,
Sri Yeluri Sambasiva Rao, MLA.,
Sri Nimmakayala China Rajappa
Sri Anagani Satya Prasad, MLA.,
Sri Ashok Bendalam, MLA.,
Sri Atchannaidu Kinjarapu, MLA.,

Will the Minister for Agriculture be pleased to state:

QUESTION

a) whether it is a fact that the Government has assured to provide Rs.12,500/- per anum to farmers under YSR Rythu Bharosa Scheme in the State;

b) the share of the Government therein; the number of farmers to be benefitted under this Scheme; and

c) the number of tenant farmers enrolled in this Scheme; the number of tenant farmers likely to benefitted under this Scheme?

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & COOPERATION)

ANSWER

a) The Government is providing financial assistance of Rs.13,500/- per owner farmer family per year in three instalments which includes PM Kisan benefit of Rs.6,000/-.

Also providing financial support to the SC, ST, BC, Minority actual cultivators including Endowments and RoFR land cultivators in the State @ Rs.13,500/- per year in 3 instalments exclusively from the GoAP Budget.

b) Owner farmers
State share : Rs.7,500/-
GoI share (PM Kisan) : Rs.6000/-
Per family per year

Tenant farmers including Endowment and RoFR lands cultivating farmers
Total State share: Rs.13,500/-

During 2021-22, Total farmers benefitted under YSR Rythu Bharosa schme: 52.38 lakh farmer families

c) During 2021-22 the no. of Tenant farmers enrolled in the scheme: 1,36,643
No. of Tenant farmers benefitted under the scheme: 89,877

YSR AROGYASRI

LAQ No.1521(14) **Notice given by**

Sri Ambati Rambabu, MLA.,
Sri Silpa Ravi Chandra Kishore Reddy, MLA.,
Sri Annamreddy Adeep Raj, MLA.,
Sri Baddukonda Appla Naidu, MLA.,
Smt. Viswasarayi Kalavathi, MLA.,

Will the Deputy Chief Minister (Health, Medical & Family Welfare) be pleased to state;

QUESTION

a) the number of persons benefitted under the YSR Arogyasri Scheme from June, 2019 to till date;

b) the quantum of amount spent for the said scheme from June, 2019 to till date; and

c) the complete details thereof?

SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI) (DEPUTY CHIEF MINISTER (HEALTH, MEDICAL AND FAMILY WELFARE)

a) Sir, 22,56,893 persons benefited.

b) An amount of Rs.5078.05Cr spent for the scheme from June =, 2019 to till date.

c) **Dr. YSR Aarogyasri Scheme:** Financial Year wise Claim paid statistics from 01-04-2019 to 22-02-2022

S.No	Financial Year	No. Of Persons benefited	Claim Amount Paid (Rs. In Cr.)
1	2019-2020	641516	1501.86
2	2020-2021	821975	1676.96
3	2021-2022	793402	1899.23
	Grand Total	**2256893**	**5078.05**

REGULARIZATION OF OUTSOURCING EMPLOYEES IN MUNICIPALITIES

LAQ No. 1475(15) **Notice given by**

Sri Vegulla Jogeswara Rao, MLA.,
Dr. Nimmala Rama Naidu, MLA.,
Sri Gorantla Butchaiah Chowdary, MLA.,
Smt. Adireddy Bhavani, MLA.,

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state;

QUESTION

(ఆ కుటుంబాలకి న్యాయం చెయ్యాలి సార్ అని ప్రతిపక్షసభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ వెల్‌లో నిలబడి అన్నారు)

చేస్తారు. అది ప్రభుత్వ బాధ్యత. వాళ్లు చేస్తారు. అచ్చెన్నాయుడు గారు మీరు పార్టీకి ప్రెసిడెంట్‌గా ఉన్నారు. సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. గతంలో మంత్రిగా చేశారు. అలాగే కేశవ్ గారు you are a senior Legislative Member. అంతే కాకుండా మీరు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. బుచ్చయ్యచౌదరి గారు మీరు సీనియర్ లెజిస్లేటర్‌గా ఉన్నారు. అలాగే గెలిచిన వారిలో చాలామంది కొత్తవాళ్లు, సీనియర్స్ ఉన్నారు. మన గవర్నర్ గారి ప్రసంగం దగ్గర నుంచి కూడా నేను గమనిస్తున్నాను.

(ఐదు సంవత్సరాలు తమరు లేరు అని పోడియంలో ఉన్న ప్రతిపక్షసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు)

Please sir, please allow me to speak. బుచ్చయ్యచౌదరి గారు మీరు వింటారా, వినరా?

(చర్చకు పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని వెల్, పోడియంలో ఉన్న ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

మీరు గవర్నర్ గారి ప్రసంగ ప్రతులు చింపారు. ఈ రోజు కూడా మీరు ప్లకార్డులు తెచ్చి చింపి స్పీకర్ మీద, పోడియం మీద..............

(ప్రతులు చింపినపుడు మీరు లేరు అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

ఆ రోజు నేను లేను. ఈ రోజు నేను ఉన్నాను కాబట్టి నేను ఈ రోజు ఏదైతే చూస్తున్నానో అది మీకు చెబుతున్నాను. గమ్మత్తు ఏమిటంటే మీరు సీనియర్ సభ్యులు. మిగతా సభ్యులను సభలో మీరు కంట్రోల్ చెయ్యాలి. రెండవది, మీరు చింపి విసరమని పేపర్లు అందిస్తున్నారు. Is it a fair practice ?

(యస్ అని వెల్‌లో ఉన్న ప్రతిపక్షసభ్యులు అన్నారు)

యస్ అని అంటున్నారా? ఆగండి సార్, దీనిమీద ఏమనుకోవాలి? సార్, ఇది శాసనసభ. ఎలాపడితే అలా మీ విధానంలో చేసుకోవడానికి ఇది ఏమైనా బజారా?

(నినాదాలు కొనసాగింపు)

ప్లీజ్.. సభకు కొన్ని నిర్దిష్టమైన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. దాని ప్రకారం కచ్చితంగా సభ నడపుతాము.

(కల్తీ మద్యం మరణాలపై చర్చకు అవకాశం ఇవ్వండి అని అప్పటికే వెల్, పోడియంలో ఉన్న ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

ఇలా వచ్చి ఇక్కడ కేకలు వెయ్యడం కరెక్టా, నేను కూర్చోమంటున్నాను. కానీ మీరు వెళ్లడం లేదు. చాలా క్లియర్‌గా చెబుతున్నాను. సీనియర్ మెంబర్స్‌గా ఉన్న మీరు కంట్రోల్ చెయ్యాల్సింది పోయి మీరు ఇలా పోడియం మీదకు రావడంపై నేను చాలా బాధపడుతున్నాను.

(కల్తీ మద్యం మరణాలపై చర్చకు అవకాశం ఇవ్వండి అని వెల్, పోడియంలో ఉన్న ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

Government is also feeling for that. కాబట్టే మంత్రి గారిని వెంటనే స్టేట్‌మెంట్ ఇవ్వమన్నారు. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరవాత, దానిపై మీరు మాట్లాడండి. This is not correct.

(ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

మనం కొద్దిగా సంస్కారవంతంగా వ్యవహరించాలి.

(కల్తీ మద్యం మరణాలపై చర్చకు అవకాశం ఇవ్వండని వెల్, పోడియంలో ఉన్న ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

సభ్యులు సభలోని నియమావళిని పాటించాలి, గౌరవించాలి. ఇది కరెక్ట్ కాదు.

(ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

బుచ్చయ్యచౌదరి గారూ, మీతో నేను ఆర్గ్యుమెంట్స్‌కి రాలేదు. సభ నియమావళిని పాటించాలి. సంస్కారవంతులుగా వ్యవహరించాలి. వ్యక్తిత్వం పెంపొందించుకోండి.

(నినాదాల కొనసాగింపు)

ఎందుకు బజార్లోలాగా వ్యవహరిస్తున్నారు? This is not correct. బయటి ప్రపంచం మనల్ని క్షమించదు. దయచేసి అర్థం చేసుకోవాలి.

(వెల్, పోడియంలో ఉన్న ప్రతిపక్షసభ్యులు స్టేట్‌మెంట్ కాపీ ఇవ్వలేదన్నారు)

I am very sorry. రామానాయుడు గారు మీరు కూడా రెండవసారి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. మీరు కూడా సభలో ఉండాలి. మీరు సభను నడిపించాలి. కానీ మీరు స్పీకర్‌తో వాగ్వాదానికి దిగుతున్నారు.

(నినాదాల కొనసాగింపు)

సభలో మీరు pandemonium క్రియేట్ చేస్తున్నారు. How long we will be waiting like this? మీ ద్వారా సభలోని సభ్యుల హక్కులు ఎన్ని హరించుకుపోతున్నాయి? దీనివల్ల ప్రజెంట్ బిజినెస్ పోయింది.

(నినాదాల కొనసాగింపు)

ప్రతిపక్షమే బడ్జెట్‌ను ఇన్షియేట్ చెయ్యాలి. ఎంతమంది సభ్యుల హక్కులను లాక్కుంటున్నారు because of this pandemonium.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

రామానాయుడు గారు వినాలి. మిగిలిన సభ్యుల హక్కుల్ని కొద్దిమంది కోసం మొత్తం సభ్యులందరూ బలవ్వాలా?

(మాకు తెలిసిన విషయాలు సభలో చెప్పాలని ప్రతిపక్షసభ్యులు డా.నిమ్మల రామానాయుడు అన్నారు)

చెప్పండి, ఎవరు వద్దన్నారు? రామానాయుడు గారు నేను చెప్పింది వినండి. చాలా క్లియర్‌గా చెబుతున్నాను. మీరు మిగిలిన సభ్యుల హక్కుల్ని హరిస్తున్నారు. కేవలం అల్లరి చెయ్యాలనే ఒక వ్యూహంతో వచ్చి పోడియంను చుట్టుముట్టి హౌస్‌ని pandemonium చేస్తున్నారు. I don't allow. మినిస్టర్ గారూ.

(కల్తీమద్యం మరణాలపై చర్చకు రావాలి అని వెల్, పోడియంలో ఉన్న ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, వాళ్లకు అనుభవం ఉంది. అన్నీ తెలుసు. అయినా కూడా ఎందుకు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారంటే వాళ్ల ఉద్దేశం వేరే. స్టేట్‌మెంట్ అనేది ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పినట్లుగా, స్టేట్‌మెంట్ ఇచ్చిన తరవాత డిస్కషన్ వేరే ఫామ్‌లో వస్తుంది. అది వాళ్లకు తెలియక కాదు. అన్నీ తెలుసు. కానీ ఉద్దేశపూర్వకంగా అక్కడ మాట్లాడడానికి ఏమీ లేదని వాళ్లకు తెలుసు. కేవలం ఈ విధంగా అలజడి చేసి కెమెరా ద్వారా ప్రజలకు తప్పుడు సంకేతం పంపించాలనే ఆలోచన తప్ప వేరే లేదు. ఈ విధంగా వారి ప్రవర్తన కంటిన్యూ అయితే బడ్జెట్ సెషన్ వేస్ట్. Therefore with a very heavy heart తప్పదు కాబట్టి చెబుతున్నాను.

SRI BUGGANA RAJENDRANATH: Sir, with your permission, I beg to move:

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House till the end of the Session".

1) Sri Kinjarapu Atchannaidu
2) Dr.Nimmala Ramanaidu
3) Sri Gorantla Butchaiah Chowdary
4) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy
5) Sri Payyavula Keshav

(కల్తీ మద్యంపై చర్చకు పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని వెల్, పోడియంలో ఉన్న ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Motion moved. Now, the question is.

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House till the end of the Session".

1) Sri Kinjarapu Atchannaidu
2) Dr.Nimmala Ramanaidu
3) Sri Gorantla Butchaiah Chowdary
4) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy
5) Sri Payyavula Keshav

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the five Members named are suspended from the service of the House till the end of the Session.

మ.1.00

(చర్చంటే పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని పోడియం వద్ద, పోడియం పైన ఉన్న టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు)

MR.SPEAKER: The five members suspended may please leave the House. సభ నుంచి ఈ ఐదుగురు సభ్యులు బయటకు వెళ్లాలి.

డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)(కొండేపి) (పోడియం వద్ద): చర్చ చేయాలంటుంటే మమ్మల్ని బయటకు పంపిస్తే ఎట్లా సార్?

MR.SPEAKER: The House already moved the Motion. మిగిలిన వాళ్లు మాట్లాడండి. దయచేసి మీ అయిదుగురు సభ నుంచి బయటకు నడవాలి.

(చర్చకు పారిపోతున్న ప్రభుత్వం షేమ్ షేమ్ అని టీడీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(సస్పెండ్ కాబడిన గౌరవ సభ్యులను సభ వెలుపలకు తీసుకు వెళ్లేందుకు గౌరవ సభాపతి అనుమతితో సభలోకి మార్షల్స్ వచ్చారు.)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): ఈ అయిదుగురి సభ్యుల సస్పెన్షన్ గురించి మరలా ఒకసారి చదువుతాను. The motion is carried and the following members are suspended from the service of the House till the end of the session.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (పోడియం నుంచి): సార్, నేనేమి తప్పు చేశాను?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరేమీ తప్పు చేయలేదు. మీరు తప్పు చేశారని నేను అన్నానా? ఇంత కంటే ఇంకేమి తప్పు చేయాలి? సభలో ప్యాండమోనియమ్ చేసి మిగిలిన గౌరవ సభ్యులు మాట్లాడే హక్కులను మీరు హరించారు. ఇవాళ బడ్జెట్ మీద చర్చ ఉంది. బ్రహ్మాండమైన బడ్జెట్ ఇది. మీరు ఇనీషియేట్ చేయాలి. మీరు అది చేయకుండా మీ ప్రైవేటు బిజినెస్‌తో బడ్జెట్‌ని కాదంటున్నారు. ఇవాళ ఎంతో మంది సభ్యులు మంచి ప్రశ్నలు వేశారు. వారికి ప్రభుత్వం నుంచి సమాధానాలు రాకుండా చేస్తున్నారు.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు) (పోడియం వద్ద): 25 మంది చనిపోయారు. దానిని మీ దృష్టికి తీసుకు రాకూడదా? మేము మాట్లాడాలి కదా !

డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY) (సభాపతి స్థానం వద్ద): స్పీకర్ గారూ, మీరు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పోడియం వద్ద నిల్చుని): మాకు తెలిసిన వాస్తవాలు సభకు చెప్పనక్కరలేదా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీ ఐదుగురు దయచేసి బయటకు వెళ్లండి. ఈ రోజు మొత్తం పాండమోనియం జరిగింది. దయచేసి ఐదుగురు సభ్యులు బయటకు నడవాలి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (పోడియం వద్ద): సార్, నేను క్రమశిక్షణగా ఉంటే నన్ను ఎందుకు సస్పెండ్ చేశారు?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చాలా బాగా క్రమశిక్షణగా ఉన్నారు. సభ మొత్తం చూస్తుంది. సభాపతి స్థానం మీద ఉంచిన మీ అపార గౌరవం, మీ వికృత ప్రవర్తనలను మొత్తం ప్రజలందరూ చూస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): సార్, మారణకాండ జరుగుతోంది. వేలాది మంది చనిపోతున్నారు. చెప్పేందుకు అవకాశం ఇవ్వడం లేదు. మేము నిరసన చెప్పాలి. మేము చర్చ అడిగాము.

(చర్చంటే పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రభుత్వం స్టేట్‌మెంటు ఇచ్చింది. I don't want to argue with you more, when you have been suspended. ఆ అయిదుగురినీ బయటకు తీసుకు వెళ్లండి. (మార్షల్స్ నుద్దేశించి)

(సార్, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు అని టిడిపి సభ్యులు అన్నారు)

ఎస్. ఎవరైనా, అధికార పక్ష సభ్యులు అపహాస్యం చేసినా ఈ విధంగానే జరుగుతుంది. Please leave the House. దయచేసి మీరు బయటకు వెళ్లండి. చర్చ కావాలని అడిగే పద్ధతి ఇది కాదు. సభను స్టాల్ చేసి మీరు చెప్పేదే జరగాలని మూర్ఖంగా పట్టుబట్టి చర్చ అడిగామంటే ఇది పద్ధతా?

(చర్చ నుంచి పారిపోతున్న ప్రభుత్వం షేమ్ షేమ్ అని టీడీపీ సభ్యులు నినాదాలు కొనసాగించారు)

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): సార్, చర్చ అడిగితే బయటకు గెంటేస్తారా?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చర్చ, అడగాల్సిన పద్ధతిలో మీరు అడగలేదు. మీరు చర్చను ఈ విధంగా సభాపతి స్థానం దగ్గర నిలబడి అడుగుతారా? సభలో పాండమోనియం చేసి అడుగుతారా? దయచేసి మీరు గౌరవప్రదంగా బయటికి వెళ్లిపోవాలి.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): సార్, మేము వాయిదా తీర్మానం ఇచ్చాము.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): సార్, మేము ఎక్కడున్నాము?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు శాసనసభలోనే ఉన్నారు. శాసనసభలో ఉన్నట్లుగా మీరు వ్యవహరించి ఉంటే ఆ పద్ధతి వేరు. పదండి. ప్లీజ్....

(అంతరాయం)

శ్రీమంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) (MANTENA RAMARAJU) (KALAVAPUDI RAMBABU) (ఉండి) (మైకు లేకుండా): సార్, మా హక్కుల సంగతి ఏమిటి?

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పోడియం వద్ద): సార్, చర్చ ఎందుకు పెట్టలేకపోతున్నారో దానికి సమాధానం చెప్పండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చర్చ పెడితే, ప్రభుత్వం స్టేట్‌మెంటు ఎందుకు ఇస్తుంది?

(సస్పెండ్ కాబడిన ఐదుగురు శాసనసభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు, డా.నిమ్మల రామానాయుడు,
శ్రీ పయ్యావుల కేశవ్, శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిలను మార్షల్స్ సభ నుంచి వెలుపలకి తీసుకుని వెళ్లారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి సభ్యులందరూ మీ మీ స్థానాలకు వెళ్లండి. ఇక్కడ ఉండటానికి వీల్లేదని ఎన్నిసార్లు చెప్పాలి మీకు? మీరు సభాపతి స్థానం వద్ద ఉండకూడదు. This is my ruling. ఇక్కడ మీరు ఉండకూడదు, మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. You go and sit there. పోడియం మీద కాదు మీరు ఉండాల్సింది. మీ స్థానాల్లో మీరు ఉండాలి.

(అంతరాయం)

(చర్చంటే పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు)

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): అధ్యక్షా, వార్తా పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా ముఖ్యమంత్రి గారు జిల్లా మంత్రి అయిన నన్ను, కలెక్టర్ గారిని, ఎస్పీ గారిని ఆ ప్రాంతానికి పంపించిన తరువాత అక్కడ జరిగిన, జరుగుతున్న విషయాలన్నింటినీ పరిశీలిస్తే నిజంగా ఎంత దిగ్భ్రాంతికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయంటే (అంతరాయం) అక్కడ ఆసుపత్రుల్లో మరణించిన వ్యక్తులు....... ఆ రోజు మేము జంగారెడ్డిగూడెంలో పర్యటించినప్పుడు..... (అంతరాయం)

MR.SPEAKER: I am repeatedly appealing to the Members please go and resume your seats. మీరు వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి. సత్యప్రసాద్ గారూ దయచేసి కూర్చోండి. సభను డిజ్ ఆర్డర్‌లో ఉంచను. Please go and sit there.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD)(రేపల్లె): సార్, చర్చకు అనుమతించండి.

MR.SPEAKER: No I don't allow like this.

శ్రీ అనగాని సత్య ప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): మా హక్కుల సంగతి ఏమిటి సార్?

(వెల్‌లో, పోడియం వద్ద, సభాపతి స్థానం వద్ద ఉన్న టీడీపీ సభ్యులను మార్షల్స్ టీడీపీ సభ్యుల స్థానం వద్దకు తీసుకు వెళ్లి వారికి అడ్డుగా నిలుచున్నారు – టీడీపీ సభ్యులు వారి స్థానం ముందు నేలమీదనే బైఠాయించారు)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, ఈ రోజు చాలా దురదృష్టకరమైన రోజు. చాలా దురదృష్టకరం. ప్రజారంజకమైన పాలన జరుగుతున్న తరుణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఏ విధంగా నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ప్రతి ఒక్క కుటుంబానికి చేరువగా తీసుకు వెళుతున్నారు. అన్ని రంగాలను ఏ విధంగా గొప్పగా నడిపిస్తున్నారనే అంశాన్ని చర్చించాలని సభ అంతా ఎదురుచూస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఒక దుర్మార్గమైన వైఖరితో ముందుకు వెళుతున్నారు. చంద్రబాబు నాయుడు గారు గత సభలో ఈ సభకు నేను రాను అని ఒక ప్రతిజ్ఞ చేసి వెళ్లి, ఆయన రోడ్డు మీద ఉండి తప్పుడు పద్ధతిలో, చాలా అవమానకరమైన పద్ధతిలో సభ నడిపే విధంగా ఆయన అక్కడి నుంచి డైరెక్షన్ ఇచ్చి నడిపిస్తున్నారు.

మ.1.10

అధ్యక్షా, చాలా దురదృష్టకరం. మేమందరం కూడా ఇవాళ తెలుగుదేశం పార్టీ సభ్యుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. స్పీకర్ గారి స్థానం మీద నేరుగా వాళ్లు తీసుకువచ్చిన ప్లకార్డ్స్‌ను చింపి ముక్కలు చేసి మీపైన వేస్తూ ఉంటే ఉదయం నుంచి రెండుసార్లు మీరు ఎంతో సహనంతో, సంయమనంతో వ్యవహరించారు.

(సస్పెండ్‌కాని ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ ఏలూరి సాంబశివరావు; మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు); శ్రీమతి ఆదిరెడ్డి భవాని; వెలగపూడి రామకృష్ణ బాబు; వి.జోగేశ్వరరావు; గద్దె రామ్మోహన్; బెందాళం అశోక్; గొట్టిపాటి రవికుమార్; అనగాని సత్యప్రసాద్ తదితరులు ప్రతిపక్షపార్టీకి కేటాయించిన స్థానం వద్ద నిల్చొని “చర్చకు పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్” “కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి” అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గిస్తూ మార్షల్స్‌ను అడ్డుకున్నారు)

మళ్లీ ఇప్పుడు కూడా ప్లకార్డ్స్ అన్నీ చింపి నేరుగా స్పీకర్ స్థానంలో ఉన్న మీపైన వేసి అవమానకరమైన రీతిలో ప్రవర్తించారు.

అధ్యక్షా, ఇదంతా చంద్రబాబు నాయుడు గారి డైరెక్షన్‌లో నడుస్తోంది. ఆయన రోడ్డు మీద కూర్చుని సభలోకి రానని తప్పుడు ప్రతిజ చేసి ఆ ప్రతిజ్ఞను నిలబెట్టుకోవడం కోసం వీళ్లందరినీ సభకు పంపించి, అల్లరి చేయమని చెబుతూ ప్రతి రోజూ సభను అడ్డుకునే కార్యక్రమం చేస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యుల చేత సభకు అంతరాయం)

ప్రతిపక్ష సభ్యులు అపవాదును సృష్టించడం, వాటిని సభకు తీసుకొచ్చి ప్రచారం చేయడం పరిపాటి అయింది. ఈ సభను కించపర్చడమే వాళ్ల ఉద్దేశమా? నేను ఒకటే చెబుతున్నాను. సూర్యుడి మీద ఉమ్మేస్తే వాళ్ల మీదే పడుతుందనేది అందరికీ తెలిసిందే. అదే విధంగా జగన్మోహన్ రెడ్డి గారి సర్కార్ మీద వాళ్లు అభాండాలు వేసి ప్రచారం చేస్తే కూడా అదే జరుగుతుంది.

అధ్యక్షా, చాలా దురదృష్టకరం. ఉదయం నుంచి మేమంతా చూస్తున్నాం. మీ సంయమనాన్ని గమనిస్తున్నాం. మీ సంయమనానికి మేమంతా చేతులు జోడించి నమస్కరిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు నేరుగా మీ స్థానం వద్దకు వచ్చి వాళ్ల చేతుల్లో ఉన్న పేపర్లు చింపి మీ ముఖం మీద వేసి, మళ్లీ మేమేమి తప్పు చేశామని సిగ్గు లేకుండా అడుగుతున్నారు.

(ప్రతిపక్ష సభ్యుల చేత సభకు అంతరాయం)

అచ్చెన్నాయడు గారు ఏమంటారంటే, నేను వెనకాలే ఉన్నాను, నన్ను ఎందుకు సస్పెండ్ చేశారని అంటారు. ఇందాకటి నుంచి కాగితాలు చింపి మీ ముఖం మీద వేస్తున్నారు. వాళ్లకు సిగ్గు లేదా అధ్యక్షా?

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఈ సభను జరగనీయకూడదనే ఒక లక్ష్యంతో వాళ్లు సభకు వచ్చారు. సభ సజావుగా జరగడం వాళ్లకు ఇష్టం లేదు. ఎందుకంటే సభ సజావుగా జరిగితే ప్రభుత్వ విజయాలు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వినాల్సి వస్తుంది ప్రజలు ఏ విధంగా సంతోషంగా ఉన్నారో చూడాల్సి వస్తుందన్న దుర్బుద్ధితో ఇవాళ ప్రతిపక్ష సభ్యులు ఇటువంటి కార్యక్రమాన్ని చేస్తున్నారు.

అధ్యక్షా, మేమైతే వాళ్ల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీతో అవమానకరంగా వ్యవహరించినందుకు ఈ సభ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే గౌరవ స్పీకర్ స్థానానికే గౌరవం ఇవ్వలేని వ్యక్తులు బయటకు వెళ్లి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. సొంత ఛానల్స్, సొంత పత్రికలు ఉన్నాయనే ఉద్దేశంతో పచ్చ పత్రికల్లో తప్పులతడకగా వార్తలను ప్రచురించడం, తీరా ఇక్కడకు వచ్చి పిచ్చాపాటిగా మాట్లాడుతున్నారు. వాటిని రికార్డుల్లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కరెక్టు కాదు. దయచేసి మిమ్మల్ని కోరుతున్నాను. వారి వైఖరి పట్ల మీరు కఠినంగా వ్యవహరించాలని మేమంతా కోరుకుంటున్నాం. ఈ ప్రభుత్వం ప్రజారంజకమైన పరిపాలన దిశగా పయనం అవుతోంది. జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో అటువంటి పరిపాలన జరుగుతోందనే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్లకుండా అడ్డుకుంటున్నారు. ప్రజల దృష్టి మరల్చాలని ఇవాళ ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నం చేస్తున్నారు.

అధ్యక్షా, బడ్జెట్ పైన చర్చ జరగాల్సి ఉంది. మొన్న చాలా సుదీర్ఘంగా గవర్నర్ గారి ప్రసంగం తరవాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఏ విధంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందనే విషయాన్ని

చెప్పారు. ఎన్ని రకాల కార్యక్రమాలను అమలుచేస్తోన్న విషయాన్ని చాలా సుదీర్ఘంగా సభలో వివరించారు. కానీ ప్రతిపక్ష సభ్యులకు వినే ఓపికే లేదు, పచ్చి అబద్ధాలు మాట్లాడతారు. చంద్రబాబు నాయుడు గారి డైరెక్షన్‌లో ఇక్కడ, శాసన పరిషత్తులో ఆయన కుమారుడు కూర్చుని ఇష్టానుసారంగా వాళ్ల సభ్యులను రెచ్చగొట్టి మీ మీదకు పంపించడం, చైర్‌ను చాలా అవమానకరంగా చేయడమనేది పద్ధతి కాదు. అచ్చెన్నాయుడు గారి నాయకత్వంలో వాళ్ల సభ్యులందరూ దుర్మార్గంగా సభను స్టాల్ చేస్తోన్న కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండించి వాళ్ల వైఖరిపై మీరు రికార్డెడ్‌గా రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల చేత సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మినిస్టర్ గారూ.......

("చర్చలకు పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్" అంటూ నినాదాలు చేస్తూ ప్రతిపక్ష సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు మేమంతా జంగారెడ్డిగూడెం ప్రాంతానికి వెళ్లి ఆప్రాంతంలోని ప్రజలను కలిశాం.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి **(SRI Y.S.JAGANMOHAN REDDY)**: మళ్లీ మొదటి నుంచి చెప్పండి.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): సరే సార్, మళ్లీ మొదటి నుంచి చెబుతాను. అధ్యక్షా, రాష్ట్ర ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన అసత్య ప్రచారాలతో తీవ్ర ఆందోళనకు గురి అవుతున్న పరిస్థితి దాపురించింది. పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం ప్రాంతంలో నిజంగా వారు చెబుతున్న భయానక వాతావరణం ఉందా అని రాష్ట్ర ప్రజలందరూ తీవ్రంగా ఆలోచించే పరిస్థితుల్లో, ఇప్పటి వరకు ప్రజలందరికీ వాస్తవాలు తెలియాలి, జంగారెడ్డిగూడెం ప్రాంతంలో ఏమి జరుగుతుందో ఈ సభ ద్వారా ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో మీరిచ్చిన ఆదేశంతో ప్రజల దృష్టికి వాస్తవాలను తీసుకోస్తున్నాను. అందుకు భిన్నంగా ప్రతిపక్ష సభ్యులు ప్రవర్తిస్తున్నారు. ఆర్థిక శాఖ మంత్రి గారు "బాధ్యత లేకుండా" అని ఒక మాట వాడారని ప్రతిపక్షంలో కూర్చున్న ఒక గౌరవ శాసనసభ్యుడు తీవ్ర మనోవేదన చెందాడని చెబుతున్నారు. ఇప్పుడు వారి ప్రవర్తనకు అర్థం ఏమిటని వారిని కూడా ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను.

పత్రికల్లో వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి గారి ఆదేశంతో నేను జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌లతో కలిసి ఆ వార్త మేమందరం అక్కడికి వెళ్లి అక్కడ ఏ విధమైన పరిస్థితులు ఉన్నాయోనని

పరిశీలించి, భయానక పరిస్థితులుంటే అందుకు ఏ విధమైన చర్యలను ప్రభుత్వపరంగా తీసుకోవాలనే విషయంలో నిర్ణయాలు తీసుకుని ఆ దిశగా అధికారులతో సమీక్ష చేసి దిశా నిర్దేశం చేశాం. అక్కడ పరిస్థితులను అవగాహన చేసుకున్న తరవాత జరిగిన అంశాలను సభ దృష్టికి, తద్వారా ప్రజల దృష్టికి తీసుకువెళ్లే తరుణంలో, సభలో ప్రతిపక్ష సభ్యులు ప్రవర్తిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంది. ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఆలోచన చేయాల్సిన అవసరం గురించి ప్రజలందరికీ మీద్వారా మనవి చేస్తున్నాను.

(''మద్యం వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం షేమ్, షేమ్; ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి; చర్చలకు పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్'' అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

వాస్తవంగా జంగారెడ్డిగూడెంలో జరగని అంశాలను, సహజ మరణాలను కూడా కల్తీ మద్యం వల్ల జరిగిన మరణాల క్రిందకు లెక్కవేసి ప్రచారం చేసి, తద్వారా ప్రజల్లో అపోహ కల్పించి, చంద్రబాబు నాయుడు గారు చేస్తోన్న శవ రాజకీయాలకు అండగా, తోడుగా నిలబడటానికి అనుగుణంగానే ప్రతిపక్ష సభ్యులు ప్రవర్తించడం, సభ నుంచి బయటకు వెళ్లిపోవడమే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఏదో ఒక నెపంతో మీతో వితండవాదానికి దిగి మీతో సస్పెండ్ చేయించుకుని బయటకు వెళ్లిపోవాలనే ఆతృతతో ప్రతిపక్ష సభ్యులు ప్రవర్తిస్తున్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్నదేమిటి, ప్రజలు ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా, ఆరోగ్యపరంగా ప్రభుత్వం నుంచి మేం చేస్తోన్న చర్యలకు తోడుగా ప్రతిపక్ష సభ్యులు కూడా ఏవైనా సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా వాళ్ల ప్రవర్తన ఉంటే బాగుండేది. అటువంటి ఆలోచనే ప్రతిపక్ష సభ్యులకు లేదు. వాస్తవంగా ప్రజల క్షేమాన్ని ఆకాంక్షించే ప్రతిపక్ష నాయకుడు సభలో లేకపోవడం దురదృష్టకరం. కనీసం ప్రతిపక్ష సభ్యులైనా అటువంటి ఆలోచన చేసి ఉంటే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేది. కానీ, ఈ రోజు జంగారెడ్డిగూడెంలో అటువంటి పరిస్థితి రావడానికి కారణం చంద్రబాబు నాయుడు గారు, వారి పార్టీ నాయకులే.

("మద్యం వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం షేమ్, షేమ్; ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి; చర్చలకు పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్'' అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, ఇంకా దురదృష్టమేమంటే చంద్రబాబు నాయుడు గారంటే, సహజంగానే వారి కున్న అధికార దాహంతో, అధికారానికి దూరంగా ఉండలేకపోవడం వల్లే ప్రతిపక్ష సభ్యులు కూడా అదే తోవలో పయనిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారు పదవీ బాధ్యతలు స్వీకరించిన తరవాత రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో, రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలు ఆయన చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమలు వల్ల ఎంత సంతోషంగా ఉన్నారో మనం చూస్తున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో రానున్న రోజుల్లో కూడా ఆయనకు

అధికార పీఠం దక్కే అవకాశం లేదన్న కుతంత్రపు ఆలోచనతో ఏ విధంగానైనా అధికారానికి దగ్గర కావాలని చంద్రబాబు నాయుడు గారు చూస్తున్నారు. ఎక్కడ కూడా ఎటువంటి విమర్శలు చేయడానికి అవకాశం లేకుండా జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన సాగుతోంది. అభివృద్ధి, సంక్షేమ పరంగా ఎక్కడా ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ పరిపాలన సాగుతోంది. ప్రతిపక్షం అడ్డుపడే ప్రయత్నం చేసినా కూడా అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు ఆగడం లేదు. కేవలం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం మీద బురదజల్లి అప్రతిష్ట పాలు చేసి, అవసరమైతే శవ రాజకీయాలు చేయడానికి కూడా ఏ మాత్రం వెనుకాడకుండా ఇప్పుడు ప్రతిపక్ష సభ్యులు ప్రవర్తిస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరం.

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు జంగారెడ్డి గూడెంకు వెళ్లకముందే ఆ ప్రాంతానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వెళ్లి లేని సమస్యను సృష్టించి ఇంకా పెద్దదిగా చేయడానికి ప్రయత్నం చేశారా, లేదా అని ప్రతిపక్ష సభ్యులను అడుగుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

ప్రతిపక్ష సభ్యులు సమస్యను పెద్దది చేయడమే కాకుండా, గందరగోళం సృష్టించారు. వాస్తవానికి అక్కడ జరిగింది వేరు. నలుగురు వ్యక్తులు ఆసుపత్రిలో చేరడం జరిగింది. ఆసుపత్రిలో చేరిన నలుగురు వ్యక్తులకు సంబంధించిన వివరాలను కూడా నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ విషయాన్ని వాళ్లకు సంబంధించిన వార్తా పత్రికల్లో 18 మరణాలు జరిగాయని, అది కూడా కల్తీ సారా వల్లో, నాటు సారా వల్లో లేదా ఇతరత్రా కారణాల వల్లో జరిగిందనే భ్రమ ప్రజల్లో కల్పించి, వాళ్లల్లో అపోహ సృష్టించి తద్వారా ప్రభుత్వం వైఫల్యం చెందిందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నం ప్రతిపక్ష నాయకులు చేస్తున్నారు. అభూత కల్పన సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల్లో ఈ విధమైన అభూత కల్పనలు సృష్టించి తద్వారా జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం మీద బురద జల్లే కార్యక్రమానికి ప్రతిపక్ష సభ్యులు శ్రీకారం చుట్టారని అందరూ గమనించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు అధికారం కొరకు ఏ విధంగా పరుగులు పెట్టడానికి, ఎంతటి నీచానికైనా దిగజారుతాడన్న విషయానికి ఉదాహరణలు కోకొల్లలు. నిత్యం మనం చూస్తున్నాం, అవేమీ కొత్త కాదు. కానీ "ఈనాడు" వంటి దినపత్రిక కూడా తప్పుడు కథనాలను వ్రాస్తోంది. (దినపత్రికలో వచ్చిన కథనాన్ని అధ్యక్ష స్థానం వైపు చూపిస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు)

అధ్యక్షా, ఈనాడు దినపత్రికలో కూడా లేని పోని అవాస్తవాలను ప్రచురిస్తూ తద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, శవ రాజకీయాలు చేస్తూ, తద్వారా లబ్ధి పొందాలని చూడటం దురదృష్టకరం. చంద్రబాబు నాయుడుగారి కుటిల యత్నాలకు ఈనాడు దినపత్రిక వంత పాడటం శోచనీయం. తప్పుడు కథనాల వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతారనే కనీస ఇంకిత జ్ఞానం కూడా లేకుండా ఈనాడు దినపత్రిక వ్రాసిన కథనాలు తేటతెల్లం చేస్తున్నాయి.

మ.1.20

అధ్యక్షా, ప్రజలు భయాందోళనలకు, మానసిక వేదనకు గురవుతారన్న కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ఈనాడు వంటి దినపత్రికల వార్తలు నేడు ఉంటున్నాయి. వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడం పత్రికల హక్కు. ఆ హక్కును ఎవరూ కాదనలేరు. కానీ, ఒక సున్నితమైన అంశాన్ని తీసుకుని ఈ విధమైన అవాస్తవాలతో "రోదిస్తున్నటువంటి చనిపోయిన వ్యక్తి ఉపేంద్ర గారి భార్య – వరుస మరణాలకు కారణమేంటి" అని ఒక ఫొటోను ఈనాడు దినపత్రికలో ప్రచురించారు.

అధ్యక్షా, నేను చెప్పే విషయాలను కూర్చుని వింటే వారికి కూడా అర్థమవుతుంది. ఈ విషయంలో డాక్టర్లు చాలా క్లియర్‌గా రిపోర్టులు ఇచ్చారు. ఉపేంద్ర అనే వ్యక్తి 12వ తారీఖున ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాక ఆయన భార్య మరియు కుటుంబ సభ్యులు కూడా ఆసుపత్రికి రావడం జరిగింది. ఆసుపత్రికి ఎందుకు తీసుకువచ్చారని అతని భార్యను, డాక్టరు గారు అడిగితే, అయ్యా నా భర్తకు చాతిలో నొప్పి వస్తోంది కాబట్టి ఆసుపత్రికి తీసుకువచ్చామని చెబితే, వెంటనే డాక్టర్లు ఉపేంద్ర అనే వ్యక్తికి ఇ.సి.జి. పరీక్షను నిర్వహించారు. 12వ తారీఖున చేసిన ఉపేంద్ర ఇ.సి.జి. పరీక్ష రిపోర్టు కూడా ఆసుపత్రిలో లభ్యంగా ఉంది. అక్కడకు వెళ్లిన చంద్రబాబు నాయుడు గారు, శవ రాజకీయాలు చేయడానికి సిద్ధమవుతున్న తెలుగుదేశం శాసనసభ్యులు కూడా జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి వెళ్లి ఉపేంద్ర అనే వ్యక్తి ఎలా చనిపోయాడో వాస్తవాలను తెలుసుకోవాలని నేను చెబుతున్నాను. గుండె నొప్పితో అతను చనిపోయాడని డాక్టర్లు ధృవీకరించిన తర్వాత కూడా, కల్తీ మద్యం వల్ల ఉపేంద్ర చనిపోయాడని అతని భార్య రోదిస్తున్నట్లుగా ఈనాడు దినపత్రికలో ఫొటోను ప్రచురించారు.

అధ్యక్షా, మరో విషయం, గత 5 రోజుల నుంచి నా భర్త మద్యం సేవించలేదని ఉపేంద్ర భార్య లిఖితపూర్వక స్టేట్‌మెంటును కూడా ఇచ్చింది.

(ఉప ముఖ్యమంత్రి శ్రీ ఆళ్ల కాళీకృష్ణశ్రీనివాస్ ఉపేంద్ర భార్య ఇచ్చిన లిఖితపూర్వక స్టేట్‌మెంటును గౌరవ సభాపతికి చూపించారు.)

అధ్యక్షా, చనిపోయిన వ్యక్తి భార్య ఆ విధంగా స్టేట్‌మెంట్ ఇచ్చినప్పటికీ చంద్రబాబు నాయుడు గారి కుటిల రాజకీయాలకు ఈనాడు దినపత్రిక ఎంత దారుణంగా సహకరిస్తుందో మనకు అర్థమవుతోంది. నేడు అక్కడున్న పరిస్థితులను తమరు పరిశీలన చేయాలి. 18మంది చనిపోయారని వారికి మద్దతునిస్తున్న దినపత్రికల్లో వ్రాయించారు. కానీ, ప్రజలంతా ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. 18మంది అక్కడ చనిపోయిన మాట వాస్తవమే కానీ, అది ఒక్క రోజులో, ఒక్క కారణంతో మాత్రం కాదు. వారం రోజుల వ్యవధిలో 18మంది వ్యక్తులు చనిపోతే, మొదటిదశలో 16మంది వ్యక్తులు చనిపోయారు. వారిలో 15మంది వారి ఇంటి వద్దనే చనిపోయారు. ఆ చనిపోయిన 15మందికి వారి కుటుంబ సభ్యులు దహన సంస్కారాలను కూడా నిర్వహించారు. అప్పుడు వార్తాపత్రికల్లో ఏ

కథనాలు రాలేదే? తెలుగుదేశం పార్టీ వారు, వారి మద్ధతుదారులు స్మశానం వద్దకు వెళ్లి గత వారం రోజులుగా ఎవరెవరు చనిపోయారో వారందరి లిస్టు తీసుకున్నారు.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో ఎంతటి నిజాయితీతో, చిత్తశుద్ధితో ఉన్నారో మీకు మనవి చేస్తాను. మొత్తం 16 మందిలో అప్పారావు అనే వ్యక్తి చనిపోయాడు. ఉదయం 11 గంటలకు ఆసుపత్రికి తీసుకొస్తే అతను అరగంట, గంట వ్యవధిలోనే చనిపోయాడు. కుటుంబ సభ్యులు అప్పారావు మృతదేహాన్ని ఆ రోజు ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఆ సమయంలో వారు ఆసుపత్రిపై ఏ విధమైన ఫిర్యాదు చేయలేదు. అంత్యక్రియలు పూర్తయిన 24 గంటల తర్వాత వారు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసినా వెంటనే కేసు నమోదుచేసి, పూడ్చిపెట్టిన అతని మృతదేహాన్ని బయటకు తీసి, పోస్టుమార్టమ్‌ను కూడా పూర్తి చేశారు. త్వరలోనే పోస్ట్‌మార్టమ్ రిపోర్టు కూడా వస్తుంది. ఇదే పరిస్థితిలో చంద్రబాబు నాయుడు గారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంటే దానిని మసిపూసి మారేడుకాయ చేసి, మాకేమీ సంబంధం లేదు, ఇది మామూలు మరణమని మార్చడానికి ప్రయత్నం చేసి ఉండేదని మనందరికీ తెలుసు. కానీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు అటువంటి పని చేయలేదు. అంత్యక్రియలు పూర్తి చేసిన 24 గంటల తర్వాత అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినా, నిజానిజాలు వెలికి తీయాలని ఆదేశించిన ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 16 మరణాల తర్వాత మరో రెండు మరణాలు ఆసుపత్రిలో జరిగాయి. ఆ రెండు మరణాలకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు వారి కుటుంబ సభ్యులు ఇవ్వకపోయినా, మీకు ఏదైనా అనుమానముంటే పోస్ట్‌మార్టమ్ చేయిస్తామని వారితో కూడా మేము చెప్పి, 12వ తారీఖున చనిపోయిన రెండు మృతదేహాలకు కూడా పోస్ట్‌మార్టమ్ చేయించాం. ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని కానీ, మభ్యపెట్టాలన్న ఆలోచన కానీ ఉంటే పూడ్చిపెట్టిన మృతదేహాన్ని మేము బయటకు తీసి ఎందుకు పోస్టుమార్టమ్ నిర్వహిస్తామనే విషయాన్ని ప్రజలంతా ఆలోచించాలని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మేము నిర్వహించిన పోస్ట్‌మార్టమ్ నివేదికలు వచ్చిన వెంటనే తెలుగుదేశం నాయకులు చేస్తోన్న ఈ కుట్రలకు, కుతంత్రాలకు కచ్చితంగా తెరపడే అవకాశముంటుంది. చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉండగా ఆయన మద్యాన్ని ఏ విధంగా ఏరులై పారించాడో మనందరికీ తెలియని విషయం కాదు. అంతేగాక, బార్లకు, బ్రాందీ షాపులకు ఆయన ఏ విధంగా లైసెన్సులు ఇచ్చాడో, ఇంటింటికీ ఏ విధంగా బెల్టుషాపులు వచ్చాయో మనందరం చూశాము.

అధ్యక్షా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసిన సమయంలో ప్రజలందరూ చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మద్యాన్ని ప్రోత్సహించకూడదని నిర్ణయం తీసుకుని మద్యం రేట్లు బాగా పెంచితే, ఇదే ప్రతిపక్ష నాయకుడు ఏ విధంగా గగ్గోలు పెట్టాడో మనమంతా చూశాము. మద్యం రేట్లు

అధికంగా పెంచడం వల్ల ప్రజలంతా మద్యం వినియోగాన్ని తగ్గిస్తారని, వారి ఆరోగ్యం బాగుంటుందని, రాష్ట్ర ఆదాయం ఎలా ఉన్నా ఫర్వాలేదనే ఆలోచన చేసి మద్యం రేట్లను ఈ ప్రభుత్వం పెంచితే ఆయన ఏ విధంగా గిలగిలలాడిపోయాడో మనమంతా చూశాము.

మ.1.30

ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో మద్యం ధరలు మన రాష్ట్రం కన్నా తక్కువగా ఉన్నాయి, మన రాష్ట్రంలోనూ ధరలు తగ్గించాలంటూ ప్రజల నుండి వచ్చిన కొన్ని సూచనలను అనుసరించి ఈ ప్రభుత్వం మద్యం ధరలను తగ్గించింది. ప్రజల ఆరోగ్యం, సంక్షేమంపట్ల ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతిపక్ష పార్టీ కపట నాటకాలు ఆడుతోంది, ఆ నాటకాలను ప్రజలు గమనించాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

కొద్ది నెలల క్రితం తూర్పు గోదావరి జిల్లాలో జీలుగు కల్లు త్రాగి కొంత మంది మరణించారు. తరువాత జరిగిన విచారణలో తేలిందేమంటే.. అందుకు కారణం ఆ ప్రాంతపు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ సోదరుడు జీలుగుకల్లులో విషం కలిపాడని తేలింది, రిపోర్టు అందడం కూడా జరిగింది. అక్కడ కూడా శవ రాజకీయం చేయాలని చంద్రబాబు నాయుడు ఆ ప్రాంతానికి బయలు దేరారు. తెలుగుదేశం పార్టీకి చెందిన పెద్దలు యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో కమిటీ వెళ్లి నిజాలు తెలుసుకున్న తరువాత కమిటీ సభ్యులు అడ్రస్ లేకుండా పారిపోయారు. ఆ మరణాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు, సభ్యులు ఎవరూ ఇప్పటి వరకు నోరు విప్పలేదు. ప్రజల పట్ల, ప్రజల ఆరోగ్యం పట్ల నిజంగా ప్రేమ ఉంటే ఆ విధంగా ఎందుకు ప్రవర్తిస్తారో ప్రజలు ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను.

మరణాలు సంభవించిన ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం, రాష్ట్ర సరిహద్దుల్లో ఉంది. అక్రమ మద్యం ఉన్నట్లు తెలిస్తే రాజకీయాలు, పార్టీలకు అతీతంగా బాధితులపై కేసులు నమోదు చేయాల్సిందిగా, కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి గారు మమ్మల్ని ఆదేశించి విచారణ నిమిత్తం ఆ ప్రాంతానికి పంపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు అక్రమ మద్యం విక్రయాలపై పశ్చిమ గోదావరి జిల్లాలో 13వేల కేసులు నమోదు చేశాం. అందులో 4,700లకు పైగా బైండోవర్ కేసులు, నాలుగు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయబడ్డాయి. ఎనిమిది వేలకు పైగా వాహనాలను సీజ్ చేశాం. ఎన్నో సంవత్సరాలుగా అక్రమ మద్యం తయారీ, విక్రయాలు జరుగుతున్నాయి.

ఈ ప్రభుత్వం పశ్చిమ గోదావరి జిల్లాలో నాటు సారా, అక్రమ మద్యం నేరాలను ఉక్కు పాదంతో అణచి వేస్తోంది, అందుకు రాష్ట్రంలో ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను ఏర్పాటు చేసింది ఈ ప్రభుత్వమే. అందులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను భాగస్వామ్యం చేసింది. ఆ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుంది. రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యం, పేద ప్రజల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో

ముందుకు సాగుతోంది. అక్రమ, దొంగ, నాటు సారా కారణంగా ఏ ఒక్కరూ చనిపోకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి గారు ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ఏర్పాటు చేశారు.

(ప్రతిపక్ష సభ్యులు నాటు సారా మరణాలపై న్యాయ విచారణ జరపాలి అంటూ నినాదాలు చేశారు.)

వ్యవస్థల్ని నిర్వీర్యంచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేది చంద్రబాబు నాయుడు గారు మాత్రమే. వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయడానికి, సక్రమంగా పనిచేయడానికే మార్పులకు శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి గారు. తాను ముఖ్యమంత్రిని కావాలని అధికార దాహంతో ప్రవర్తిస్తూ, ప్రజలకు ముఖ్యమంత్రి గారిని దూరం చేయాలనే దురాలోచనతో చంద్రబాబు నాయుడు గారు కుట్రలు చేస్తున్నారు. చనిపోయిన వారిలో మద్యం సేవించే అలవాటు ఉన్న వారూ ఉన్నారు కాని ఒక వ్యక్తి .. (తమ చేతిలోని పత్రాన్ని గౌరవ సభాపతి గారికి చూపిస్తూ) ఈ రిపోర్టు తమరికి పంపిస్తాను అధ్యక్షా.. ఒక వ్యక్తి పది రోజులగా ఆహారం తీసుకోకుండా మద్యం సేవిస్తూనే ఉన్నందున మరణం సంభవించిందని కుటుంబ సభ్యులు చెప్పారు. డాక్టర్లు అదే విధంగా రిపోర్టు ఇచ్చారు. శ్మశానం దగ్గర కాపలా కాస్తూ ఏ శవం వచ్చినా నాటుసారా మరణంగా చనిపోయారంటూ పుకార్లు పుట్టిస్తూ, రాజకీయ లబ్ధి కోసం ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. పత్రికల్లో వార్తలు చూసిన ముఖ్యమంత్రి గారు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి నిజానిజాలను పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా, ఇంటింటికీ సర్వే చేయాల్సిందిగా, ఆ ప్రాంతంలో మెడికల్ క్యాంప్స్ నిర్వహించాల్సిందిగా మమ్మల్ని ఆదేశించారు. ఆ పనులు జంగారెడ్డి గూడెం ప్రాంతంలో జరుగుతున్నాయి. ఇన్ని కార్యక్ర మాలు నిర్వహిస్తున్నప్పటికీ అధికారం కోసమే రాజకీయంగా దిగజారుడుతనాన్ని ప్రదర్శిస్తున్నారు ప్రతిపక్ష నాయకుడు. కావాలనే శవరాజకీయాలు చేస్తున్నారు. మరో కొద్ది రోజుల్లో ఈ ప్రాంతానికి చంద్రబాబు నాయుడు గారు వస్తారని ఊహించాము ఆ విధంగానే ఈ రోజు ఆ ప్రాంతానికి వెళ్లారు. ప్రతిపక్ష నాయకునిగా వెళ్లినందుకు మేమేమి అనడం లేదు. అక్కడ పరిస్థితులను అర్థం చేసుకోకపోగా, బలప్రదర్శనతో బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్నారు. యుద్ధ, భయానక వాతావరణంగా, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వారి ప్రవర్తనన ఉంది కాని బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకునిగా బాధితులను పరామర్శించేలా లేదు. వారిలో నిజాయితీ, చిత్తశుద్ధి లేదు.

మ.1.40

ఆ విధంగానా చంద్రబాబునాయుడుగారు ప్రవర్తించాల్సింది? ఈ విధంగా ఆయన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. దానికి నిదర్శనం ప్రత్యక్షంగా మన ముందు కనపడుతోన్న ఈ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులని మీకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈ రోజు ఉదయం నుంచీ మన క్వశ్చన్ అవర్‌ను కూడా వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి. వారు ఉదయం నుంచీ, చంద్రబాబునాయుడుగారేమో ఒక పక్క జంగారెడ్డిగూడెం వెళ్లి శవ రాజకీయాలు చేస్తుంటే, ఇక్కడున్న వీళ్లు కూడా అల్లరి చేసి మీతో సస్పెండ్ చేయించుకుని వీళ్లు కూడా జంగారెడ్డిగూడెం వెళ్లిపోయి అక్కడ చంద్రబాబునాయుడుగారు చేస్తున్న

శవ రాజకీయాలకు తోడుగా, వారికి అండగా నిలబడేందుకు వాళ్లు చాలా తాపత్రయ పడుతున్నారు. మేము ఈ విషయాలు చెబుతున్నప్పుడు వాళ్లు వినాలి. వారికి సందేహాలు ఏవైనా ఉంటే మమ్మల్ని అడగవచ్చు. ప్రభుత్వం తరఫున మేము సమాధానం చెబుతాం. ఈ విధంగా వాస్తవాలను వక్రీకరించి, ప్రజల్లో భయాందోళనలను రేకెత్తిస్తూ రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం నిజంగా ఆ భగవంతుడు కూడా వాళ్లను క్షమించడు. ప్రజలందరూ ఈ వాస్తవాలను అర్థం చేసుకోమని, ఆ ప్రాంత ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు కూడా అత్యంత శ్రద్ధతో ఉన్నారు. ఈ నాలుగైదు రోజుల నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తూ, మమ్మల్ని, అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. అక్కడున్న పరిస్థితులను సరిచేస్తూ ముందుకు వెళుతున్న తరుణంలో లేనిపోని అభూత కల్పనలతో ఈ విధంగా శవ రాజకీయాలను, కుటిల రాజకీయాలను ప్రతిపక్షం చేస్తోంది. రానున్న రోజుల్లో అధికారానికి ఈ రోజే పునాది వేసుకోవాలన్న వారి ఆత్రుతను ప్రజలు కూడా గమనిస్తున్నారన్న విషయాన్ని ఇక్కడున్న ప్రతిపక్షం తెలుసుకోవాలి. ధైర్యం ఉంటే మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారి పరిపాలనలో తప్పులు వారిని వెతకమనండి. లేకపోతే ఆయన ప్రజలకు ఇచ్చిన మాటల్లో ఏవైనా నిలబెట్టుకోకపోతే అది శాసనసభలోనో, బయటో అడగమనండి. కానీ, అధికారం కోసం ఇంత దిగజారుడు రాజకీయం, ప్రజల ప్రాణాలతో సైతం చెలగాటమాడేలా ఈ విధంగా ప్రవర్తిస్తే భవిష్యత్తు తరాలు కూడా వారిని క్షమించవు అన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

జంగారెడ్డిగూడెం ప్రాంతానికి సంబంధించిన వాస్తవాలన్నీ ఈ విధంగా ఉన్నాయి కాబట్టి ప్రజలెవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు. అక్కడ నాటు సారా గాని, అక్రమ మద్యం గాని ఉంటే గౌరవ ముఖ్యమంత్రిగారి మార్గదర్శకత్వంలో దానంతటినీ ఉక్కు పాదంతో అణిచివేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. ఇప్పటికే ఆ కార్యక్రమం కొనసాగుతోంది. భవిష్యత్తులో మరింతగా ఆ కార్యక్రమాన్ని అమలుచేయడానికి ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో ముందుకు వెళతామని సభా ముఖంగా తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలను తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

(తమ స్థానాల వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు అబద్ధాలతో సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలన్నారు)

MR.SPEAKER: Now, let us take up the Government Bills.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH PUBLIC EMPLOYMENT (REGULATION OF AGE OF SUPERANNUATION) (AMENDMENT) BILL, 2022.

MR.SPEAKER: I shall now request the Minister for Agriculture and Cooperation on behalf of the Minister for Finance and Legislative Affairs to move the motion for leave to introduce The Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022.

SRI KURASALA KANNABABU (MINISTER FOR AGRICULTURE & COOPERATION) (ON BEHALF OF THE MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

2. THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS (AMENDMENT) BILL, 2022.

MR.SPEAKER: I shall now request the Minister for Endowments to move the motion for leave to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022.

SRI VELLAMPALLI SRINIVASA RAO (MINISTER FOR ENDOWMENTS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2022".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

3. THE ANDHRA PRADESH (REGULATION OF TRADE IN INDIAN MADE FOREIGN LIQUOR, FOREIGN LIQUOR) (AMENDMENT) BILL, 2022.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise) to move the motion for leave to introduce the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHEIF MINISTER (EXCISE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2022".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: Now, General discussion on Annual Financial Statement (Budget) for 2022-2023.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, in fact, జనరల్ బడ్జెట్ మీద చర్చ ప్రారంభమవుతున్నా, గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇంకా వారి పంతం వారిదే అన్నట్టుగా ఇంకా నిరసనలు తెలుపుతూ, అల్లరి చేస్తూ, గొడవ చేస్తూ, అదే కార్యక్రమాన్ని వాళ్లు కొనసాగిస్తున్నారు. అధ్యక్షా, జంగారెడ్డిగూడెంలోని పరిస్థితుల గురించి, అక్కడ జరిగిన విషయాల గురించి ఇంతకు ముందు సుదీర్ఘంగా మంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) గారు చెప్పారు. ఇక్కడ at the cost of repetition క్లుప్తంగా రెండు, మూడు విషయాలు మాత్రమే కచ్చితంగా ఎవరైనా పరిగణలోకి తీసుకోవలసిన అంశాలున్నాయి. అదేమంటే, 2011 జనాభా లెక్కల ప్రకారం జంగారెడ్డిగూడెం జనాభా 48,994మంది. ఈ రోజు 2022లో ఉన్నాం. అంటే ఈ దశాబ్ద కాలంలో గ్రోత్ రేటు ప్రకారం కనీస జనాభా 12శాతం తీసుకున్నా కూడా అక్కడి జనాభా 54,880మంది. మరి ఇంత పెద్ద మునిసిపాలిటీలో, ఒకేచోట జరిగిన ఇన్సిడెంట్ కూడా కాదు. అన్ని మరణాలు ఒకే చోట జరిగినవి కావు. వాళ్లు చెబుతోన్న 18 మరణాలు మునిసిపాలిటీ మొత్తంలో జరిగిన మరణాలు. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా మామూలుగా మరణాల సంఖ్య assuming 2 per cent death rate వేసుకున్నా కూడా కనీసం అంటే 90మంది సహజంగా చనిపోవడమన్నది దేశ వ్యాప్తంగాను, రాష్ట్ర వ్యాప్తంగానూ ఎక్కడైనా రకరకాల కారణాల వల్ల సహజంగా జరుగుతుంటుంది.

(ప్రతిపక్ష సభ్యులు ఓహో అన్నారు)

అనారోగ్యం కారణం వల్ల కావచ్చు, వయసు పెరగడం వల్ల కావచ్చు, యాక్సిడెంట్స్ వల్ల కావచ్చు, ఏ కారణం వలన చూసుకున్నా కూడా, దేశ వ్యాప్తంగా ఏ లెక్కలు తీసుకున్నా కూడా మనిషి నాచురల్‌గా చనిపోయే పరిస్థితులు జనాభాలో రెండు శాతం. అంటే దానర్థం ఈ జనాభాకు 90మంది మనుషులు అప్రాక్సిమేట్‌గా చనిపోతూ ఉంటారు. అలాంటిది ఈ మాదిరిగా నాచురల్ డెత్ జరిగినప్పటికీ కూడా వాటిని వక్రీకరించి, ట్విస్ట్ చేసి మాట్లాడే అన్యాయమైన రాజకీయాలు ఈ రోజు మనం ఇక్కడే చూస్తున్నాము.

అధ్యక్షా, ఇందులో ఇంకొకటి గుర్తు పెట్టుకోవాల్సిందేమంటే, కనీసం 60 నుంచి 70మంది నాచురల్ గానే ప్రతి నెల చనిపోతూ ఉంటారు. గుండెపోటుతో చనిపోవడమో, లేకపోతే ఆరోగ్యం బాగాలేక చనిపోవడమో, రకరకాల కారణాల వల్ల నాచురల్‌గా చనిపోవడం జరిగిపోతూ ఉంటుంది. కానీ ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే, నిజంగా illicit liquor తయారుచేస్తూ, కల్తీ మద్యాన్ని తయారుచేసే వాళ్లను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు సపోర్ట్ చేస్తుంది?

మ.1.50

చంద్రబాబునాయుడుగారి హయాంలో కూడా ఈ రకంగా illegal / illicit liquor manufacturing జరిగింది. ఇది మన హయాంలోనే, ఇప్పుడే జరుగుతున్నది కాదు అధ్యక్షా. ఇది అప్పుడూ జరిగింది, ఇప్పుడు కూడా అక్కడక్కడా జరుగుతూనే వుంది, నేను కాదని అనట్లేదు. అందుకనే in fact, State Enforcement Bureau అని ఒక ప్రత్యేకమైన పోలీస్ ఫోర్స్‌ని తీసుకొచ్చాము. ఇటువంటి కార్యక్రమాలు ఎక్కడైనా జరిగితే ఉక్కుపాదంతో దీన్ని అణచివేయాలని పూర్తి ఆదేశాలు ఇచ్చాం. ఎక్కడా కూడా ఉపేక్షించాల్సిన అవసరం లేదనే సంకేతాలు very clearగా ఇచ్చాము. In fact, మా ఉద్దేశము, మా తపన లిక్కర్ consumption తగ్గించాలనే. ఆ ఉద్దేశంతో మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 43,000 బెల్టు షాపులను పూర్తిగా లేకుండా చేశాము. చంద్రబాబుగారి హయాంలో 43,000 బెల్టు షాపులు రాష్ట్రంలో ప్రబలి ఉంటే వాటిని రద్దు చేశాము. రద్దుచేయడమే కాకుండా 4,380 మద్యం షాపులుంటే, ఆ 4,380 మద్యం షాపుల పక్కనే పర్మిట్ రూములని చెప్పి పర్మిషన్లు ఇచ్చి అక్కడే మందు తాగేవారు. 50-60 మంది అక్కడే కూర్చుని మందు తాగడం, ఆ దారి వెంట ఆడవాళ్లు ఎవరయినా వెళ్ళాలంటే భయపడే పరిస్థితి. మనం అధికారంలోకి వచ్చిన తరువాత మొత్తం పర్మిట్ రూములను పూర్తిగా రద్దు చేశాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, గతంలో లాభాపేక్ష అనే ఒకే ఒక్క కారణంతో మద్యాన్ని విచ్చలవిడిగా బెల్టు షాపుల ద్వారా అమ్మించే కార్యక్రమం జరిగేది. మద్యం అనేది ప్రతి బడి పక్కన, గుడి పక్కన ఎక్కడపడితే అక్కడ గ్రామంలో కూడా దొరికే పరిస్థితి ఉండేది. ఇవన్నీ కూడా పూర్తిగా పోయి, లాభాపేక్ష అనేది వుంటే ఇటువంటివి ఆపలేమనే ఉద్దేశంతో ప్రభుత్వమే రంగ ప్రవేశం చేసి మద్యం షాపులన్నింటినీ ప్రభుత్వమే నడిపించే కార్యక్రమం చేస్తోంది. కరెక్ట్‌గా ఫలానా టైమ్‌కి మూసేయాలి అంటే ఆ టైమ్‌కే మద్యం షాపులు మూసేస్తున్నారు. గతంలో రాత్రి పన్నెండు, ఒంటిగంట వరకు కూడా మద్యం షాపులు తెరిచి ఇష్టం వచ్చినట్లుగా తాగించే పరిస్థితి. ఎక్కడపడితే అక్కడ దొరికేవి. ఈ రోజు ఆ పరిస్థితిని పూర్తిగా మార్చేసి, limited time frameలో, limited hours లో మాత్రమే మద్యం availableగా ఉండే పరిస్థితికి తీసుకొచ్చాం. మనం తీసుకున్న ఈ చర్యలు అన్నిటివల్లా, వీటికి తోడు షాక్ కొట్టే విధంగా రేట్లు కూడా పెంచడం వల్ల లిక్కర్ consumption తగ్గింది. లిక్కర్ consumption తగ్గినప్పటికీ కూడా, రేట్లు ఎక్కువగా పెట్టడం వల్ల illegal / illicit liquor ఎక్కువయ్యే అవకాశాలు ఉన్నాయని, ఈ రేట్లు తగ్గిస్తేనే,

illegal / illicit liquor తగ్గించగలుగుతామని SEB Reports దగ్గరనుంచి, అందరి Reports, including ప్రతిపక్ష పార్టీ వాళ్ళు కూడా చెప్పడం మొదలుపెట్టేసరికి, దాన్ని కూడా మంచి ఉద్దేశంతోనే తీసుకుని, మళ్ళీ రేట్లు కూడా తగ్గించాము. ఈ రోజు రేట్లు మనం తగ్గించిన తరువాత nobody can say. ఇప్పుడు మనమేదో విపరీతంగా రేట్లు పెంచామని చెప్పడానికి కూడా అవకాశం లేదు. ఇంతకుముందు చంద్రబాబునాయుడుగారి హయాంలో ఉన్న రేట్లే మళ్ళీ తీసుకొచ్చాము. అలాంటప్పుడు ఏ రకంగా కల్తీ మద్యం అనేది విపరీతంగా ప్రబలుతుంది అధ్యక్షా? అటువంటి అవకాశమే లేదు. ఎందుకంటే రేట్లు తారాస్థాయికి తీసుకునిపోయి పెట్టలేదు. రేట్లు కూడా తగ్గించడం జరిగింది. కల్తీ మద్యం తయారుచేస్తున్న వాళ్ళని protect చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా clearగా వుంది. ఎవరయినా కల్తీ మద్యం తయారుచేస్తున్నా, illegal / illicit liquor చేస్తూవుంటే వారిని ఉక్కుపాదంతో అణచివేయమని చెప్పి clear instructions SEBకి వున్నాయి. ఎక్కడా కూడా దాచి పెట్టాల్సిన అవసరం లేదు. కానీ ఒక లేని విషయాన్ని ఉన్నట్లుగా, natural deathsని కూడా illegal /illicit liquor వల్ల చనిపోయినట్లుగా భ్రమ కల్పిస్తూ నన్ను నానా రకాలుగా యాగీ చేసి ఈ మాదిరిగా చేయడం తప్పు అని మాత్రం ఈ సభ ద్వారా తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులందరికీ చెప్పదలచుకున్నాను అధ్యక్షా. ఎందుకంటే ఈ రోజుకి కేవలం illegal /illicit liquor మీద SEB 13000 కేసులు నమోదు చేసింది. తప్పుచేసిన వాళ్ళ మీద ఎందుకు 13,000 కేసులు రిజిష్టర్ చేశాం అధ్యక్షా? ఎందుకంటే ఎక్కడా కూడా తప్పు జరగనివ్వకూడదనే తపన, తాపత్రయంతో చేస్తున్నాము. కాబట్టి ఈ రకంగా చేస్తూ ఉంటే, ఒక జరగని విషయాన్ని జరిగినట్లుగా, నిజంగానే illegal liquor వల్ల ఏదేదో జరిగిపోతోంది అనేట్లుగా భ్రమ కల్పిస్తూ, వాళ్ళు చేస్తూ ఉన్న అన్యాయమైన పనిని దయచేసి మానుకోమని మీ ద్వారా ప్రతిపక్షానికి తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇప్పుడు Budget మీద డిబేట్. Generalగా opposition వాళ్ళు మాట్లాడాలి. వాళ్ళెవరయినా మాట్లాడతానంటే అవకాశం ఇస్తాము.

(ప్రతిపక్ష సభ్యులు నుంచి అంతరాయం)

డా.మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA)(వేమూరు): ధన్యవాదాలు అధ్యక్షా. కరోనా మహమ్మారి ప్రపంచ దేశాలను గడగడలాడిస్తూ ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో చాలా సమర్థవంతంగా ఎదుర్కొని, బడ్జెట్ సమావేశాలను ఏర్పాటు చేస్తే, మేమంతా నిజంగా ఈ సమావేశాలు చాలా fruitfulగా జరుగుతాయి, మా ముఖ్యమంత్రిగారు, మా ప్రభుత్వం చేసే కార్యక్రమాలలో గౌరవ ప్రతిపక్షం వాళ్ళు involve అయ్యి ఏమైనా సలహాలు చెప్తారు అని అనుకున్నాం. నిజంగా సభ ప్రారంభం అయిన తరువాత, రాజ్యాంగబద్ధమైనటువంటి గవర్నర్ గారు ప్రసంగిస్తూ ఉంటే తెలుగుదేశం పార్టీవారు ప్రవర్తించిన తీరు చాలా బాధ కలిగించింది. ముఖ్యమంత్రిగారు ఈ శాసనసభలోను, కౌన్సిల్‌లోనూ అత్యున్నత స్థానంలో దళిత, బహుజనులకు

చెందిన ఇద్దరిని ఒకేసారి కూర్చోపెట్టడమనేది ఒక చరిత్ర అధ్యక్షా. అలాంటిది మీరు కూర్చున్న మీ యొక్క స్థానం మీదకి వచ్చి ప్రతిపక్షసభ్యులు గొడవ చేసిన తీరుకు చాలా బాధ పడుతున్నాము. ప్రజాస్వామ్యం మీద, రాజ్యాంగం మీద వాళ్ళకు ఏపాటి విలువ, విశ్వసనీయత ఉన్నదో అర్ధమవుతోంది. ఏది ఏమైనప్పటికీ, వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నాం. బడ్జెట్ గురించి మాట్లాడేముందు ఒక విషయం చెప్పాలని ఉంది. ఆర్థిక శాస్త్రవేత్త "Robbins" అనే ఆయన ఒక విషయం చెప్పారు "wants are unlimited but resources are limited". Basicగా "కోరికలు అనంతాలు, కానీ అవకాశాలు చాలా తక్కువ" అని. అదే ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతోంది. ఈ ప్రభుత్వానికి ముందు, ఈ రాష్ట్రాన్ని దోల్లచేసి వెళ్ళిన ముఖ్యమంత్రిని చూశాం. గత ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టినా, మొక్కవోని దీక్షతో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిగారు తన ఆలోచలను ఈ రాష్ట్ర ప్రజలకు implement చేస్తూ, ఈ రాష్ట్రాన్ని ఇప్పటికి రెండున్నర సంవత్సరాలు బ్రహ్మాండంగా నడుపుకుంటూ వచ్చారు. 2022-23 బడ్జెట్‌ను పేదరిక నిర్మూలనకు సంక్షేమ పథకాల అమలు మాత్రమే మూల సూత్రమని నమ్మే నవశక నిర్మాత, నవరత్నాల ప్రధాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహనరెడ్డి. ఫైనాన్స్ మినిస్టర్ గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ వల్ల అభివృద్ధి, సంక్షేమం మంచి పుంతలు తొక్కే అవకాశం ఉందని మేము భావిస్తున్నాము. నిజంగా ఇదివరకటి ప్రభుత్వంలో అభివృద్ధి అంటే గ్రాఫిక్స్‌లో చూపించిన పరిస్థితి చూశాం. ఈ ప్రభుత్వంలో అభివృద్ధి అంటే ప్రజల చిరునవ్వులలో చూస్తూ ఉన్నాం. సంక్షేమానికి బాటలు వేసిన పరిస్థితిని ఈ రోజు చూస్తున్నాం. పల్లెటూళ్ళకు వెళితే అక్కా చెల్లెళ్లు, అన్నా తమ్ముళ్ళు, అవ్వా తాతలు ఈ సంక్షేమ పథకాల ద్వారా ఏవిధంగా లబ్ధి పొందుతున్నారో, ఏ విధంగా గడప గడపకీ ఈ కార్యక్రమాలు వెళుతూ ఉన్నాయో చూస్తూ ఉంటే నిజంగా బడ్జెట్ అనేది గౌరవ ముఖ్యమంత్రిగారి మానస పుత్రిక అని కూడా చెప్పవచ్చు.

మ.2.00

(టీడీపీ సభ్యులు శ్రీ ఏలూరి సాంబశివరావు వారి స్థానంలో కింద కూర్చొని, మిగతా కొంతమంది సభ్యులు వారి స్థానాల్లో నిలబడి నిరసన తెలియజేస్తున్నారు. ప్రతిపక్ష సభ్యులకు అడ్డంగా మార్షల్స్ నిలబడి ఉన్నారు)

ఈ బడ్జెట్‌లో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారు వ్యవసాయం దండగ అని చెప్పిన పరిస్థితి చూశాం. కానీ వ్యవసాయం దండగ కాదు పండగలా చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి నేతృత్వంలో ముప్పై మూడు నెలల కాలంలో వ్యవసాయానికి, వ్యవసాయ అనుబంధానికి దాదాపు రూ.1,10,000కోట్లు ఖర్చు పెట్టి ఈ రాష్ట్రంలో రైతే రాజు అన్న విధంగా పరిపాలన చేసిన పరిస్థితి మనం చూశాం. జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వానికి ప్రజలు, ప్రకృతి రెండూ సహకరిస్తున్నాయి. దానికి కారణం ఈ రోజు ఎక్కడకు వెళ్లినా జలకళ. వ్యవసాయం చేసుకునే రైతుకు ఎప్పుడూ మూడు పంటలు పండించుకోడానికి అవకాశం

కల్పిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రతి రెండేళ్లకు ప్రకటించే Good Governance సూచీ ప్రకారం 2020-21 సంవత్సరానికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని మనందరికీ తెలుసు. అందుకు మేము చాలా ఆనందపడుతున్నాము.

అదే విధంగా Skoch Group ఈ మధ్య ఒక నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ప్రకారం భారతదేశంలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయంలో నంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పడానికి చాలా గర్విస్తున్నాము. గత సంవత్సరం సాధారణంగా పడాల్సిన వర్షం కంటే దాదాపు 24.4శాతం ఎక్కువ పడింది. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో అయితే సాధారణంగా పడాల్సిన వర్షం కన్నా దాదాపు 27శాతం తక్కువగా పడితే ఆ రోజు అనేక కార్యక్రమాలు చేశారు. చివరకు రెయిన్ గన్స్ అన్నారు. వ్యవసాయం దండగ అన్నారు, వ్యవసాయం వద్దు ఎటో వెళ్లిపోవాలని చెప్పిన పరిస్థితులను కూడా గమనించాము.

అధ్యక్షా, ఈ రోజు రైతు సంక్షేమానికి సంబంధించి అనేక కార్యక్రమాలు చూస్తున్నాం. వ్యవసాయం చేసుకునే రైతు, ధైర్యంగా వ్యవసాయం చేసుకోవాలని రైతు భరోసా కింద రూ.13,500లు రైతుకు ఇచ్చి వ్యవసాయం చేసేందుకు పురిగొల్పుతున్న ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి గారు నడుపుతున్నారు. అదే కాకుండా, కౌలు రైతులకు సంబంధించి క్రాప్ ఇన్సూరెన్స్, వడ్డీ లేని రుణాలు, తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు, పండిన పంటకు గిట్టుబాటు ధర, వ్యవసాయానికి నాణ్యమైన విత్తనాలు, అదే విధంగా సరసమైన ధరలకు ఎరువులు ఈ రోజు అందిస్తున్న ప్రభుత్వం మనది.

(ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి , మార్షల్స్‌ని అడ్డు పెట్టి నడుపుతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. సాగుబడిలో ఉన్న భూమి తగ్గినప్పటికీ ఆహార పదార్థాల ఉత్పత్తికి సంబంధించి 2020-21కు 165.04లక్షల టన్నులు పండిస్తున్నారు. 2021-22 సంవత్సరానికి సంబంధించి 169.57లక్షల టన్నులు పండించి ఈ రోజు రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్ద పీట వేశామని చెప్పడానికి చాలా గర్వపడుతున్నాము. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి 2022-23కు దాదాపు రూ.43,052.78కోట్లు మరలా అంచనా బడ్జెట్ పెడుతుంటే వ్యవసాయానికి ముఖ్యమంత్రి గారు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నది అర్థమవుతోంది.

(నినాదాలు కొనసాగింపు)

అంతే కాదు, పశుసంవర్ధకానికి, మత్స్యకారులకు సంబంధించి రాష్ట్రంలో దాదాపు 52,000 పశువులు మరణిస్తే సుమారు రూ.129.5కోట్లు నష్టపరిహారం చెల్లించిన ప్రభుత్వం మా ప్రభుత్వం. ఎందుకంటే, ఏ రైతు, ఏ పేదవాడు ఎక్కడా నష్టపోకూడదనే ఆలోచనతో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి నేతృత్వంలో పనిచేస్తున్న ప్రభుత్వం మాది.

అంతే కాకుండా మత్స్యకారులు వేటకు వెళ్లకపోతే బ్రతకలేని పరిస్థితి ఉండేది. ఈ రోజు మత్స్యకారులకు సంబంధించి, ఎప్పుడైనా వారు వేటకు వెళ్లలేకపోతే దాదాపు 97,619 మందికి రూ.10,000ల చొప్పున వారి కుటుంబాలకు ఆర్థికంగా సపోర్ట్ చేస్తున్న ప్రభుత్వం మాది. పశు సంవర్థక, పాడి పరిశ్రమకు సంబంధించి ఈ రోజు రూ.1568.8కోట్లు ప్రతిపాదించిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

అంతే కాకుండా, విద్యకు సంబంధించి ఈ రోజు చిన్నారుల చదువుల కోసం పెట్టే రూపాయి రాష్ట్ర అభివృద్ధికి తొలి మెట్టు అని ఆలోచించిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఉన్నారు. గత ప్రభుత్వంలో విద్యను వ్యాపారం చేసిన పరిస్థితి మీ అందరికీ తెలుసు. రేషనలైజేషన్ పేరుతో అనేక స్కూల్స్‌ను మూసేసిన పరిస్థితి. గతంలో అడిగే పరిస్థితి ఉండేది కాదు. ఈ రోజు జగన్మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత విద్యకు ప్రాధాన్యత ఇచ్చి అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ రోజు అమ్మ ఒడి పథకం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు వచ్చిన తరవాత ప్రత్యేకమైన విద్యా సంస్కరణలు తీసుకువచ్చారు.

అధ్యక్షా, ప్రభుత్వ స్కూళ్లల్లో ఇంగ్లీషు మీడియం ఉంటే సామాజిక రుగ్మతలు పోతాయనే ఆలోచనతో ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టిన పరిస్థితిని గమనించమని కోరుతున్నాను. అంతేకాకుండా స్కూల్స్‌లో ప్రత్యేకించి సీబీఎస్ఈ సిలబస్, పిపి-1, పిపి-2అని పెట్టి స్కూల్స్‌ను డెవలప్ చేసి, చిన్నారులు చదువుకునేందుకు అవకాశం కల్పించిన ప్రభుత్వం ఈ రోజు జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం. అమ్మ ఒడి పథకం గురించి మీకు తెలుసు. పేద పిల్లలు చదువుకోవాలంటే ఖర్చులకు డబ్బులు లేని పరిస్థితి ఉండేది. ఈ రోజు తల్లుల అకౌంట్లలో రూ.15,000లు వేసి ఆ తల్లులకు మనోధైర్యం, పిల్లలు బ్రహ్మాండంగా చదువుకునే అవకాశం కల్పిస్తున్న ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో ఉన్నందుకు చాలా ఆనందపడుతున్నారు.

అంతే కాకుండా, అమ్మ ఒడికి పథకానికి సంబంధించి 84లక్షల మంది విద్యార్థులకు సుమారు 44,48,865మంది తల్లులకు లబ్ధి చేకూరుతుంది. ఈ రాష్ట్రంలో ఇన్ని లక్షల మంది తల్లులకు సహాయం జరుగుతోంది. ఇంతవరకు ఎవరికైనా ఈ ఆలోచన వచ్చిందా? చంద్రబాబునాయుడుగారు ఇలా బడిని బాగు చేయాలనో, చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలనో, ఉద్యోగావకాశాలు కల్పించాలనో ఏనాడూ ఆలోచన చేయలేదు. అందుకనే చదువుకు ప్రాధాన్యత ఇచ్చే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారని కొనియాడారు.

(కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అని టీడీపీ సభ్యులు అన్నారు)

జగనన్న గోరు ముద్ద మధ్యాహ్న భోజన పథకం. ఈ రాష్ట్రంలో మీరు, మీ నియోజకవర్గంలో వెళ్లి ఉంటారు. పిల్లలు మధ్యాహ్న భోజనం చేస్తుంటే చూడటం ఎంతో బ్రహ్మాండంగా ఉంది. మేము కూడా వాళ్లతో కలిసి తింటున్నాం. మధ్యాహ్న భోజనం మెనూను స్వయంగా

ముఖ్యమంత్రిగారే తయారు చేసి ఇచ్చిన పరిస్థితిని చూస్తున్నాము. ప్రతిపక్షానికి ఏ ఆలోచన ఉండదు. ఎప్పుడూ ముఖ్యమంత్రిగారిని, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏదో రకంగా ఇరకాటంలో పెట్టాలనేదే వాళ్ల ఆలోచన. శ్రీకాళహస్తీశ్వర మహత్యంలో

ఏనా చచ్చుట తప్పదిప్పుడు, నుమాదీశోపకంఠంబునన్
దానుం జావక చంపనోప దురగేంద్రం, బెక్కు డీ దుఃఖ మే
లానాకు?న్సరి చంపి చచ్చుట జనాహ్లాందంబు గాదా? యవా
చీన స్థాణునగంబె వధ్యశిలగా సేవింతు గా కింతటస్

ఏనుగు ముక్కు రంధ్రాల్లో పాము దూరి నేను చచ్చిపోతున్నా, అయినా చంపి చస్తానని అంటున్నది. అదే విధంగా చంద్రబాబునాయుడుగారి పార్టీ ఈ రాష్ట్రంలో అథఃపాతాళానికి పోయింది. గుడ్డ కాల్చి జగన్మోహన్‌రెడ్డిగారి నెత్తి మీద వేయాలనే ఆలోచనతో ఉన్నారు. ఎందుకు వారికి ఈ కర్మ? ప్రతిపక్ష సభ్యులు చక్కగా చర్చలో పాల్గొనాలి, ప్రభుత్వాన్ని క్వశ్చన్ చేయాలి, ప్రభుత్వం చేయకపోతే నిలదీయాలి. మా మేనిఫెస్టో ఒక బైబిల్, ఖురాన్, భగవద్గీత అని చెప్పిన ముఖ్యమంత్రి మా జగన్మోహన్‌రెడ్డిగారని తెలియజేస్తున్నాను.

(చర్చ నుంచి పారిపోయిన ప్రభుత్వం షేమ్, షేమ్ అని టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు)

ఈ రోజు ఆరోగ్యానికి ప్రయారిటీ ఇస్తున్నారు. కరోనాను రాష్ట్రంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఆరోగ్యం అనేది చాలా ముఖ్యం. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రెండేళ్ల క్రితం మన రాష్ట్రం నాల్గవ స్థానంలో ఉండేది. ఈ రోజు మన రాష్ట్రం ఆరోగ్యం విషయంలో రెండవ స్థానానికి వచ్చింది. ఒక ప్రత్యేకమైన ప్రయారిటీతో ముఖ్యమంత్రిగారు పరిపాలన చేస్తున్నారు. హెల్త్‌కు సంబంధించి ఆరోగ్య ఆసరా పథకం, కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చడం, 104, 108ల ద్వారా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకంగా గిరిజనులకు ఆరోగ్యానికి ప్రయారిటీ ఇస్తున్నారు. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్క వ్యక్తి ఆరోగ్యంతో ఉండాలనే ఆలోచనతో ప్రత్యేక కార్యక్రమాలు ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. 2022-23 ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి సంబంధించి రూ.15,384.26కోట్లు ఈ బడ్జెట్‌లో ఆరోగ్యానికి కేటాయించడం పట్ల జగన్మోహన్‌రెడ్డిగారి దూరదృష్టికి నిదర్శనం. గిరిజనుల కోసం ఎవరు ఆలోచించారు? ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల గురించి ఎవరు ఆలోచించారు? జగన్మోహన్‌రెడ్డిగారు వచ్చిన తరవాత మాకు రాజకీయంగా మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు.

మ.2.10

మా చదువుల కోసం, మా ఉన్నతి కోసం ఆలోచిస్తున్నారు. మాకొక నిజమైన రాజకీయ నాయకుడు దొరికాడని బయట మేము చెప్పుకోవడానికి ఆస్కారం దొరికింది. ఆరోగ్యానికి సంబంధించి గిరిజనులకు 77 మండలాల్లో ఉపప్రణాళిక నిధులు ఖర్చు చెయ్యడం కోసం ప్రత్యేకమైన బడ్జెట్‌ను ఏర్పాటు చేసిన

ప్రభుత్వం ఇది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆసరాకు, చేయూతకు, సున్నా వడ్డీకి ప్రత్యేకంగా విడివిడిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆసరాకు రూ.6,400కోట్లు, చేయూతకు రూ.4,235.95కోట్లు, సున్నా వడ్డీకి రూ.800 కోట్లు కేటాయించారు. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడాలో జగన్మోహన్ రెడ్డి గారు ఆలోచిస్తారు. బడ్జెట్ అంతా మీ మేనిఫెస్టోనే అని ఈ మధ్య కాలంలో వాళ్లు మాట్లాడారు. యస్, మేనిఫెస్టో అంటే మాకు బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటిది. ఆ మేనిఫెస్టోనే ఈ రాష్ట్రంలో అమలు చేస్తామని చెబుతున్నాం. పథకాలకు నిధులు కేటాయించి, వాటిని అమలు చేసి ప్రజలకు ఉపయోగపడతామనే ధైర్యంతో జగన్మోహన్ రెడ్డి గారు బడ్జెట్ పెడుతున్నారనే మాట వాళ్లకి తెలియపరుస్తున్నాను.

(ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి నినాదాలు చేయసాగారు)

అభివృద్ధికి మహిళా సాధికారత కంటే సమర్థమైన సాధనం ఏమీ లేదని "గోపీ అన్నన్" అన్నారని మనకు తెలుసు. ఈ రోజు మహిళల అభివృది, సంక్షేమం, ఉన్నతి కోసం మహిళలు తలెత్తి తిరిగే విధంగా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో మహిళలు అగ్ర భాగాన ఎప్పుడు, ఎన్నడూ లేని పరిస్థితి. ఈ రోజు 50శాతం రిజర్వేషన్లు ప్రతి కార్యక్రమంలో కేటాయిస్తున్న ప్రభుత్వం మాది. అందుకనే మహిళా సాధికారత కోసం 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.4322.86కోట్లు ప్రతిపాదించారు. జగన్మోహన్ రెడ్డి గారికి రాష్ట్రంలోని అక్క-చెల్లెమ్మల పట్ల ఎంత ప్రేమాభిమానాలు ఉన్నాయో, వాళ్ల కోసం ఏవిధంగా ఆలోచిస్తున్నారో ఇది అద్దం పడుతోంది.

పింఛను కానుక: పింఛను గురించి మీకు తెలుసు. ఈ రాష్ట్రంలో అవ్వా-తాతలు అనేక మందికి 1వ తారీఖున 10గంటలకల్లా పింఛన్లు పంచిన చరిత్ర ఏనాడైనా ఉందా? గతంలో పింఛను ఇవ్వాలంటే ఎవరైనా చనిపోవాలని ఎదురుచూసే వాళ్లు. అది కూడా దళారీలు రికమండ్ చేస్తే కానీ ఇవ్వని పరిస్థితి. ఈ రోజు అలా ఉందా? మాట చెప్పారంటే దానిని ఒక పేటెంట్‌గా తీసుకుని పని చేసే ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం.

అలాగే వైఎస్సార్ బీమాకు రూ.372.12కోట్లు, వైఎస్సార్ వాహన మిత్ర.. ఆటో-రిక్షా, లారీ నడుపుకునే వాళ్లు పేదవాళ్లు. కూటికి లేనివాళ్లు. వాళ్లకి కూడా బడ్జెట్ కేటాయించిన చరిత్ర ఈ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినాయకుడికి మాత్రమే దక్కిందని చాలా గర్వంగా చెబుతున్నాను. అదే కాకుండా నేతన్న నేస్తం. ఇదివరకు నేతన్నలను పట్టించుకునే నాథుడు ఉండేవాడు కాదు. వాళ్లకు నేత నెయ్యడం తప్ప వేరేది తెలియదు. ఆ కుటుంబాల అభ్యున్నతి కోసం ఆలోచించి నేతన్నలకు ప్రత్యేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం చాలా గొప్ప పరిణామంగా భావిస్తున్నాం. అదే కాకుండా జగనన్న తోడు, జగనన్న చేదోడు వంటి పథకాలు. జగనన్న తోడంటే తోపుడు బండ్ల పేదలకు తోడుగా ఉండాలని వాళ్లను ఆదుకున్న పరిస్థితి. దానికి ప్రత్యేకమైన బడ్జెట్. గత ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులు వెళితే మీ తోకలు కత్తిరిస్తాం అని అన్నారు. బీసీలను మీ అంతు చూస్తాం అని అన్న వ్యక్తి చంద్రబాబునాయుడు

గారు. ఈ రోజు ఆ కులాలకు ప్రత్యేకంగా బడ్జెట్లో డబ్బులు కేటాయించడం జరుగుతోంది. దాదాపు రూ.300కోట్లు రజకులకు, నాయి బ్రాహ్మణులకు, చేతివృత్తుల వారికి కేటాయించడం అనేది ఒక చరిత్ర. కచ్చితంగా ఏనాడో చెప్పుకుని ఉంటాం. జ్యోతిరావు పూలే, సాహో మహరాజ్, పెరియార్ రామస్వామి నాయక్ లాంటి ఉద్దండులు దేనికి ఉద్యమాలు చేశారో, ఆ ఉద్యమాలు ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో అన్నీ సఫలీకృతం అవుతాయని చెప్పడానికి గర్విస్తున్నాను.

అదే విధంగా లా నేస్తం, అల్ప సంఖ్యాక వర్గాలకు ఇస్తున్న పరిస్థితి. ముఖ్యంగా రూ.18,518 కోట్లు ఎస్సీ ఉపప్రణాళికకు కేటాయించడమంటే నిజంగా ఈ సభాముఖంగా గౌరవ ముఖ్యమంత్రికి, ఆర్థిక శాఖామంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎస్సీలకు రూ.18,518కోట్లు ఉపప్రణాళికలో ఇవ్వడం అంటే గౌరవ ముఖ్యమంత్రికి ఎస్సీలను అభివృద్ధి చెయ్యాలనే ఆలోచన ఎంత ఉందో ఈ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ సోదరులను నిశితంగా గమనించమని వేడుకుంటున్నాం. ఎస్సీలకు రూ.18,518కోట్లు, ఎస్టీలకు రూ.6,145కోట్లు, బీసీలకు రూ.29,143కోట్లు, మైనారిటీలకు రూ.3,661 కోట్లు, అలాగే కాపు సంక్షేమానికి రూ.500కోట్లు కేటాయించారు. ఇది ఒక చరిత్ర. మేము ఎప్పుడూ చెప్పలేదు. జగన్మోహన్‌రెడ్డిగారు కాపుల అభివృద్ధికి కూడా బడ్జెట్ కేటాయించి చరిత్రను తిరగరాసిన పరిస్థితిని గమనించమని అడుగుతున్నాను. ఈ కార్యక్రమాలు కాకుండా ఈ రాష్ట్రం అనేక సంస్కరణల దిశగా ముందుకు వెళుతోంది.

(ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి నినాదాలు చేయసాగారు)

కచ్చితంగా రాష్ట్ర ప్రజల స్థితిగతులను మార్చేందుకు ఈ బడ్జెట్ చాలా ఉపయోగపడుతుంది. ఈ బడ్జెట్ భావితరాలకు ఉపయోగపడే బడ్జెట్‌గా భావిస్తున్నాం. ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రివర్యులకు, దీని రథసారథికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కచ్చితంగా ఈ బడ్జెట్‌ను తెలుగుదేశం పార్టీ వాళ్లని గమనించమని అడుగుతున్నాం. చేతకాని వ్యవహారాలు చెయ్యడం, చట్టసభలు దుర్వినియోగం చెయ్యాలని పని చెయ్యడం, బయట తప్పుడు ఆలోచనలతో, తప్పుడు రాతలతో రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే ప్రజా క్షేత్రంలో మీ రథ చక్రాలు ఊడిపోతాయని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు వారి స్థానాలలో నిలబడి నినాదాలు చేయసాగారు)

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్. అమర్‌నాథ్ గుడివాడ (SRI A.V.S.S. AMARNATH GUDIVADA) (అనకాపల్లి): అధ్యక్షా, 2022-23 ఆర్థిక సంవత్సరానికి మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. దేశంలో అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదర్శంగా నిలబడిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో ఈ సభలో ఉన్నందుకు సభ్యులందరం

గర్వపడుతున్నాం. సహజంగా బడ్జెట్ అంటే రాష్ట్రంలో ఒక పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన మాట, హామీలు ఏ మేరకు నిలబెట్టుకుంటున్నాం అనే దానికి సాక్ష్యం. ఆ విధంగానే గడిచిన మూడు బడ్జెట్‌లు ప్రవేశపెట్టాం. ఇది నాల్గవ బడ్జెట్. ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి గారు ఆ రోజు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటలకు ప్రతిబింబంగా ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. గడిచిన మూడు బడ్జెట్లు కూడా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటలకు ప్రతిబింబించే విధంగా ఉన్నాయి.

(నిజాలు చెప్పండి అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

అన్నీ చెబుతాం. మీరు గాభరా పడకండి. సహజంగా బడ్జెట్ ఒక ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లెక్కలు చెప్పే అంశం కాదు. ఒక ప్రభుత్వం ఆ ఆర్థిక సంవత్సరంలో రాబోయే సంవత్సరానికి గాను ఆ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ఇచ్చే భరోసా. నిన్న మేము ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆ భరోసాను రాష్ట్ర ప్రజలకు ఇస్తుందనేది ప్రజలు భావిస్తున్నారు.

(మద్యం వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం షేమ్‌షేమ్ అని ప్రతిపక్ష సభ్యులు వారి స్థానాలలో నిలబడి నినాదాలు చేయసాగారు)

ఈ రాష్ట్రంలో అనేక ప్రాంతాలు, అనేక వర్గాలు, అనేక రకాలైన సమస్యలు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రజలకు సాధారణంగా కొన్ని యూనిఫామ్ సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలన్నింటినీ మనం అడ్రస్ చేస్తామా, లేదా అనేది మనం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలుస్తుంది.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

మ.2.20

ప్రతీ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యకు సంబంధించి, ప్రజలు కోరుకుంటున్న ప్రతీ అంశానికి సంబంధించి బడ్జెట్‌లో ప్రవేశపెట్టామా లేదా అనేది ఈ రోజు మనం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు మనం చెప్పగలిగామని గర్వంగా చెబుతున్నాను. అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదన్న సామెత మనందరికీ తెలుసు. అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో అడక్కుండా అన్నం పెట్టేవాడు మా జగన్మోహన్ రెడ్డిగారని రాష్ట్ర ప్రజలు, రాష్ట్రంలో ఉన్న పేదవారు చెబుతున్న మాట. మనందరం చూశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కొవిడ్‌ని ఎదుర్కోవలసిన పరిస్థితులు వచ్చాయి. కేవలం మన రాష్ట్రమే కాదు. యావత్ ప్రపంచం ఆగిపోయింది. కానీ ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమం మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉందని చెప్పడానికి గర్వపడుతున్నాం.

(కల్తీసారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి అని టీడీపీ సభ్యుల నినాదాలు)

ఇటువంటి పరిస్థితుల్లో సహజంగా ఒక రాజ్యంలో రాజు వీరుడిలా ఉంటే ఆ రాజ్యంలో ఉన్న ప్రజలందరికీ కూడా బలం. అటువంటి ఆ రాజ్యానికి ధైర్యం ఇచ్చే ఆ రాజు ఈ రోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న మన ముఖ్యమంత్రి గారు. గుండె ధైర్యంతో ఎన్ని అవరోధాలు, కష్టాలు, ఇబ్బందులు వచ్చినా రాజ్యంలో

ప్రజలు బాగుండాలనే ఉద్దేశంతో ధైర్యంతో, ఆత్మస్థైర్యంతో ఆయన ముందుకు వెళుతున్న తీరును ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో చూస్తున్నామనే మాట చెప్పడానికి అందరం గర్వపడుతున్నాము.

అధ్యక్షా, మొన్న సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత ప్రతిపక్ష సభ్యులు అందరూ మాట్లాడుతూ ఇది బ్యాడ్ బడ్జెట్, ఈ బడ్జెట్ బాగోలేదని, ఈ బడ్జెట్ వలన ఏ రకమైన ఉపయోగం లేదని, దీని వలన పేదవాడికి ఏకరమైన ఉపయోగం లేదు, రాష్ట్రానికి ఉపయోగం లేదనే మాటలు మాట్లాడారు. బ్యాడ్ బడ్జెట్ అంటే ఏమిటి? మనం ఏదైతే ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన మాటను మరచిపోయి ఏ రకంగా మోసం చేశారన్నది 2014-2019 మధ్య జరిగిన బడ్జెట్‌లను చూశాం. 2014-19 మధ్యలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి చూపించిన మేనిఫెస్టో ఇది. (టీడీపీ మేనిఫెస్టోను సభకు చూపించారు)దాదాపుగా 54 పేజీల మేనిఫెస్టో. ఏ రోజైనా ఈ మేనిఫెస్టోని బేస్ చేసుకుని ఐదు సంవత్సరాల్లో ఒక్కసారైనా బడ్జెట్ ప్రవేశ పెట్టారా, చెప్పమనండి. అసలు ఏ రోజైనా ఈ మేనిఫెస్టోని పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు 54 పేజీల అంశాలను హామీలుగా ఇచ్చాం, దీనిని గమనంలోకి పెట్టుకుని బడ్జెట్ ప్రవేశపెట్టాలని ఏ రోజైనా ఆలోచన చేశారా? ఇది మా మేనిఫెస్టో. (వైసీపీ మేనిఫెస్టో కాపీని చూపిస్తూ) మా బడ్జెట్ మా మేనిఫెస్టోని ప్రతిబింబిస్తున్నది అని చెప్పడానికి ఈ రోజు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ, శాసనసభలో సభ్యులందరం గర్వపడుతున్నామని చెబుతున్నాను.

(మీ మేనిఫెస్టోలో మద్య నిషేధం అన్నారు ఏమైంది అని టీడీపీ సభ్యులు
శ్రీ మంతెన రామరాజు అన్నారు)

గతంలో తెలుగుదేశం పార్టీ మా బడ్జెట్ మీ మేనిఫెస్టోలా ఉందని హేళన చేశారు. 2019లో అధికారంలోకి వచ్చాక మొదటి బడ్జెట్‌ను ప్రవేశపెడితే ఇది బడ్జెటా, మీ మేనిఫెస్టోనా అని గౌరవ ప్రతిపక్ష సభ్యులు బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడిన సందర్భాలను మరచిపోతే ఎలా అని అడుగుతున్నాను.

(మద్యం మీద అప్పు తెచ్చిన ప్రభుత్వం షేమ్ షేమ్ అని టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు)

అధ్యక్షా, అధికారంలోకి వచ్చిన కేవలం 6, 8 మాసాల్లోనే మేము ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి 95 శాతం నిలబెట్టుకున్న ప్రభుత్వం మా జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వమని చెప్పడానికి గర్వపడుతున్నాను. బడ్జెట్‌ని ప్రవేశపెట్టడమే కాదు, ప్రవేశపెట్టిన ప్రతి బడ్జెట్, అందులో పొందుపరచిన ప్రతీ అంశం, అందులో ప్రవేశపెట్టిన ప్రతీ పథకం ప్రజలకు అందుతుందా. లేదా అనే మెకానిజమ్ ఏ రకంగా ఉందనేది కూడా మన గవర్నెన్స్, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు వాటన్నింటినీ ప్రతిబింబింప చేస్తాయి. గడచిన రెండు సంవత్సరాల 9 మాసాల కాలంలో దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఇవ్వనిపథకాలు, రూ.1,35,000 కోట్లు నేరుగా ప్రజలకు అందించిన ప్రభుత్వం మా ప్రభుత్వమని చెప్పడానికి గర్వపడుతున్నాము. ఎప్పుడైనా 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో, ఇదే రాష్ట్రానికి అనేక మంది ముఖ్యమంత్రులుగా పని చేశారు. కేవలం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే ఇన్ని లక్షల కోట్ల

రూపాయలు పేదవాడికి అందించామని చెప్పుకునే అర్హత ఏ నాయకుడికైనా ఉందా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు. అయినా ఒక్క రోజైనా చెప్పుకోడానికి ఆయనకు ఏమైనా ఉందా అని అంటే వెనక్కి తిరిగి చూస్తే ఏమీ లేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ మాటే చెబుతాను. వీరి బాధంతా మేము అప్పులు తెచ్చి పని చేస్తున్నామని.

(అప్పుచేసి పప్పుకూడు అని తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు)

రేపు వారి మొహం ఎవరూ చూడరనే వారి బాధ, కడుపు మంట తప్పితే వేరొకటి లేదని, వారెప్పుడు అర్థం చేసుకుంటారు? అమ్మ ఒడి, రైతు భరోసా, వై.ఎస్.ఆర్.ఆసరా, వై.ఎస్.ఆర్.చేయూత ఈ విధంగా అధికారంలోకి వచ్చాక మేము అనేక పథకాలు ప్రవేశ పెట్టాము. ఈ సభలో తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు దాదాపు పది మంది ఇక్కడున్నారు. ఏ రోజైనా పని చేస్తున్నారని చెప్పిన మాట విన్నాం గానీ, కేవలం? వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకో, లేదా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలకో మాత్రమే మీరు పథకాలు ఇస్తున్నారు. మా పార్టీ నాయకులకో, కార్యకర్తలకో, ప్రజలకో మీరు ఇవ్వడం లేదన్న మాట ఏ రోజైనా ఈ రెండున్నర సంవత్సరాల్లో చెప్పగలిగారా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

(కల్తీసారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అని టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు)

ఏదైనా అడిగితే పని చేస్తున్నారు, ఇచ్చేస్తున్నారు అంటున్నారు. ఈ బాధ ఏమిటి, ఈ కడుపు మంటేమిటి? అందుకే మా ముఖ్యమంత్రి గారు మొన్న మాట్లాడుతూ రెండు, మూడు మెడిసిన్స్ విపరీతంగా అమ్ముడు పోతున్నాయని చెప్పారు... తెలుగుదేశం పార్టీయో, భారతీయ జనతా పార్టీయో, లేదా కమ్యూనిస్టు పార్టీయో లేదా ఇంకొక రాజకీయ పార్టీయో, మా పార్టీకి చెందిన కార్యకర్తలకో, మా పార్టీకి ఓట్లు వేసిన వ్యక్తులకో, ప్రజలకో ఈ పథకాలు అందడం లేదనే మాట ఏ ఒక్క రాజకీయ పార్టీ అయినా ఈ రాష్ట్రంలో చెప్పగలిగిందా? మీకు ఆ దమ్ము, ధైర్యం ఉంటే సమాధానం చెప్పమని కోరుతున్నాను. ఈ రకమైన పథకాలు, ఈ రకమైన మెకానిజమ్ ద్వారా, ఈ రకమైన గవర్నెన్స్ ద్వారా ప్రజలకు పథకాలందితే దానిని గుడ్ గవర్నెన్స్ అంటారు, దానిని గుడ్ బడ్జెట్ అంటారు. దానిని గుడ్ గవర్నమెంట్ అంటారు. అంతకంటే బడ్జెట్‌లో చెప్పాల్సిన అంశాలు గానీ, ప్రజలకు అందించాల్సిన అంశాలు గానీ ఇంకేమి ఉంటాయని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

(చర్చంటే పారిపోయిన ప్రభుత్వం షేమ్ షేమ్ అని టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు)

అధ్యక్షా, నవరత్నాలు అనేది ఈ రోజు దేశంలో అనేక ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలబడ్డాయి. నవరత్నాలతోబాటు తీసుకున్న వ్యవస్థలు గానీ, గ్రామ సచివాలయ వ్యవస్థలు గానీ .....

(నవరంధ్రాలు అని టీడీపీ సభ్యులు అన్నారు)

నవరత్నాలు పెట్టిన తరువాతే మీ చంద్రబాబు నాయుడు గారికి, మీకు నవరంధ్రాలు మూసుకు పోయాయి. ఏమి చెప్పమంటారు? మా నాయకుడు నవరత్నాలను ఈ రాష్ట్రంలో అమలు చేసిన తరువాతే తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు గారికి, మీకు నవరంధ్రాలు మూసుకుపోతే మమ్మల్ని ఏమి చేయమంటారు? ఆ పరిస్థితిని తీసుకొచ్చాము. 2019లో మేము అధికారంలోకి వచ్చిన నాటి నుండి మేము అమలు చేసిన పథకాల వల్ల ఈ రోజు వరకూ రాష్ట్రంలో జరిగిన ప్రతీ ఎన్నికల్లో వార్డు మెంబర్ స్థాయి నుంచి ఈ రోజు కార్పోరేషన్ ఎన్నికల వరకూ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. బైఎలక్షన్లలో, 75 మునిసిపాలిటీలకు మొదటి విడతలో ఎన్నికలు జరిగితే 74 మునిసిపాలిటీల్లో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ గెలిచింది.

మ.2.30

మొదటి దశలో 11 మునిసిపల్ కార్పోరేషన్లకు ఎన్నికలు జరిగితే 11కు 11 కార్పోరేషన్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. 13 జిల్లాలకు జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగితే 13కు 13 జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్మన్లను కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇది 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ చరిత్ర అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ప్రజల ప్రాణాలను కాపాడలేని ప్రభుత్వం షేమ్, షేమ్ అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

ప్రజలు ఎందుకు ఓట్లు వేస్తారు? ఇటువంటి తీర్పు ప్రభుత్వానికి అనుగుణంగా ఎందుకు వచ్చింది? రాష్ట్ర ప్రజలు ప్రతి ఎన్నికల్లో ఎందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఓటు వేస్తున్నారో తెలుసుకోండి. ప్రజారంజకమైన పాలన అందిస్తున్నాం కాబట్టి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం కాబట్టి, ప్రజలు ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారు. ప్రజలు ఆశించేంతగా గవర్నెన్స్ అందిస్తున్నాం కాబట్టి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారు. ఏ రకమైన అవినీతి లేకుండా ప్రజలకు ప్రతి రూపాయి చేరవేస్తున్నాం కాబట్టి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారు. ప్రజలు మామీద నమ్మకంతో, ముఖ్యమంత్రి గారి పాలన మీద నమ్మకంతో ఈ రోజున ప్రతి ఎన్నికల్లో ఈ రకమైన తీర్పును ఇస్తున్నారు.

(మద్యంతో వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, మొన్ననే 12వ తారీఖున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భం మీ అందరికీ తెలుసు. వారు స్థాపించిన పార్టీ లక్ష్యం ఒకటే. గతంలో అనేక ప్రభుత్వాలు రాష్ట్రాన్ని పాలించాయి. గతంలో ఒక ప్రభుత్వ పథకం అమలు చేయాలంటే డబ్బు ఉన్న వాడికో, కుల బలం ఉన్నవాడికో, అధికార బలం ఉన్నవాడికో లేదా గ్రామంలో నాయకత్వం వహించే నాయకుడికో పరిమితం అయ్యేది. అటువంటి వాళ్లకే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలయ్యే పరిస్థితి ఉండేది. కానీ

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గౌరవ నాయకుడు వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ఏ లక్ష్యంతో ఆ రోజున స్థాపించారో అధికారం చేపట్టగానే ఆ లక్ష్యాల్ని సాధించే దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది. చెప్పిన మాటకు నిలువుటద్దంగా అధికారం చేపట్టి రెండు సంవత్సరాల తొమ్మిది నెలల అనతి కాలంలోనే పరిపాలన జరుగుతోందని చెప్పడానికి గర్వపడుతున్నాం. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు, అల్లా, జీసెస్ సృష్టికి మూలమైతే, పూజ్య బాపూజీ, బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే నవ సమాజ స్థాపన కోసం వారు తీసుకున్న ఆశయాలు, ఆలోచనలు, లక్ష్యాలకు అనుగుణంగానే మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలు కూడా ఉన్నాయి. ఆ లక్ష్యాలను సాధించే క్రమంలో ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, గతంలో చంద్రబాబు నాయుడు గారు 14 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశారు. మొన్న గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానం సందర్భంగా ముఖ్యమంత్రి గారు తన ప్రసంగంలో ఒక మాట చాలా స్పష్టంగా చెప్పారు. మా ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది, చంద్రబాబు నాయుడు గారు 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు, వారి హయంలో ప్రవేశపెట్టి అమలు చేసిన ఒక్కటంటే ఒక్క పథకం గురించైనా చెప్పమని ముఖ్యమంత్రి గారు కోరారు. పథకాల అమలు తీరు గురించి వారి హయాంలో చెప్పుకోడానికి ఏమీ లేవు. చంద్రబాబు నాయుడు గారు చెబుదామంటే వినడానికి ఎవ్వరూ లేరు.

అధ్యక్షా, పెద్దలు రాజశేఖరరెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా జగన్మోహన్ రెడ్డి గారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించడం, ఆయన ఆశయాల సాధనకు అనుగుణంగా పార్టీని ముందుకు నడిపించడం జరుగుతోంది. రాజశేఖరరెడ్డి గారి హయాంలో ప్రవేశపెట్టిన జలయజ్ఞం దగ్గర్నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 104, 108, పేదలందరికీ ఇళ్లు కట్టించడం వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఒక పథకం మాత్రం అమలయింది. నాకు తెలిసింది ఒకే ఒక్క పథకం. చాలా సందర్భాల్లో రోడ్ల మీద మనం వెళ్లేటప్పుడు "మహా ప్రస్థానం" అనే పేరుతో ఒక వాహనం వెళ్తూ ఉండేది. దాన్ని ఎవరు తీసుకొచ్చారంటే, చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టారని అందరూ చెప్పుకునేవాళ్లు. దేనికి మహాప్రస్థానం అంటే ఆసుపత్రిలో ఎవరైనా మరణిస్తే శవాన్ని తీసుకెళ్లి ఇంట్లో చేర్చడానికి మహాప్రస్థానం వాహనం ఉపయోగపడుతుందని చెప్పుకున్నారు. అటువంటి పథకం ఎక్కడైనా ఉందా?

అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారు రాష్ట్రంలో నివశించే పేదవాడికి ఆరోగ్యపరమైన కష్టమొస్తే, మెరుగైన వైద్యం చేయించి ప్రాణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి అమలుచేస్తే,

చంద్రబాబు నాయుడు గారు ఆలోచించిందేమిటంటే, ఆసుపత్రిలో చేరి మరణిస్తే శవాన్ని కాటికి పంపించాలనే ఆలోచన వారి హయాంలో చేశాడు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అటువంటి ఆలోచన చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. మా నాయకుడు ప్రకృతి గురించి ఆలోచిస్తే, చంద్రబాబు నాయుడు గారు వికృతి గురించి ఆలోచిస్తాడు. మా నాయకుడు హీరోయిజం చూపిస్తే, చంద్రబాబు నాయుడు విలనిజం చూపిస్తాడు. మా నాయకుడు పెళ్లి కోరితే చంద్రబాబు నాయుడు చావు కోరుతారు. ఈ రకమైన నాయకత్వం శాసనసభలో ప్రతిపక్షం వైపు కనబడుతోన్న తరుణంలో ప్రతిపక్ష సభ్యులు ప్రజలకు ఏమని సమాధానం చెబుతారు?

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

(హీరోయిజం అంటే ఏమిటి అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

చూశారు కదా! సాధారణ ఎన్నికల్లో 151 సీట్లు గెలవడమే హీరోయిజం అంటే. 23 సీట్లు గెలవడమంటే విలనిజం. మా ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాల్లో చాలా స్పష్టంగా చెప్పారు.

(గొడ్డలి పోటు కూడా విలనిజమే అంటూ ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

హీరోయిజానికి, విలనిజానికి ఉన్న వ్యత్యాసం గురించి మీకు చెబుతాను. ఒకే ఒక్క ఎమ్మెల్యే సీటు, ఒకే ఒక్క ఎంపీ సీటుతో మొదలుపెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ రోజున 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలకు వచ్చింది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(చర్చల నుండి పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

130 సంవత్సరాల చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీని, ఆ రోజున దేశంలో శక్తివంతమైన మహిళగా, నాయకురాలిగా ఉన్న శ్రీమతి సోనియా గాంధీ గారిని పునాదులతో సహా పెకిలించడానికి పునాది వేసిన నాయకుడు మా హీరో జగన్మోహన్ రెడ్డి గారని చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణ ఇంకేమి కావాలి? 1994వ సంవత్సరంలో 216 సీట్లు ఉన్న తెలుగుదేశం పార్టీ 2019 సంవత్సరానికి వచ్చేసరికి 23 సీట్లకు పరిమితమైంది. అది విలనిజం అంటే. హీరోయిజానికి, విలనిజానికి ఉన్న వ్యత్యాసం గురించి చెప్పమంటే ఇంతకంటే ఉదాహరణ ఇంకేమి కావాలో చెప్పమనండి. అధ్యక్షా, కూలి ఇచ్చి గుద్దిచ్చుకుంటామంటే నేనేమి చెప్పను.

అధ్యక్షా, కూలి ఇచ్చి గుద్దమంటే నన్నేమి చేయమంటారు? సభలో బడ్జెట్ ప్రవేశపెడుతుంటే గ్రామాల్లో ఉండే పేద ప్రజానీకం, వృద్ధులు, వితంతువులు, అమ్మమ్మలు, తాతయ్యలు ఎంతో ఆశగా చూస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతోంది. మా భవిష్యత్తును నిర్దేశించబోయేట్టుగా బడ్జెట్ ఉంటుందనే ఆశతో ప్రతి ఒక్కరూ ఎదురుచూస్తారు. 2018-19 సంవత్సరంలో రాష్ట్రంలో 42 లక్షల మంది పింఛనుదారులుంటే, 2022 మార్చి మాసం వచ్చేసరికి ఆ సంఖ్య 62 లక్షలకు పెరగడమే

కాకుండా పెంఛన్లు ఇచ్చే కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెంఛను అందిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

గత ప్రభుత్వ హయాంలో ఇచ్చినట్టుగా పింఛను మొత్తం కేవలం వెయ్యి రూపాయలు కాదు. రూ.2,500/- ల చొప్పున పెంఛనుదారులకు పెంఛను మొత్తాన్ని నెల మొదటి తారీఖునే ఇంటి గుమ్మం తట్టి లబ్ధిదారుడికి అందిస్తోంది మా ప్రభుత్వం. నెలకు పింఛన్లు మొత్తం క్రింద ప్రభుత్వం రూ. 1,500.00 కోట్లు ఖర్చు చేస్తోంది. తద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల్లో అర్హులైన వారందరికీ పింఛను మొత్తం ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. ఆ విధంగా పింఛను అందిస్తోన్న మన ఏకైక ప్రభుత్వం దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని చెప్పడానికి గర్వపడుతున్నాను.

అలాగే రాష్ట్రంలో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం, విద్యార్థుల తల్లిదండ్రులు ఆశించిన విధంగానే ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోంది. అధికారంలోకి వచ్చిన మొదటి రెండు సంవత్సరాల్లోనే అమ్మ ఒడి పథకం ద్వారా కేవలం రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేసింది మా ప్రభుత్వం. నేరుగా సొమ్మును విద్యార్థుల తల్లిదండ్రులకు అందించిన ప్రభుత్వం మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలను మార్చాలనే ఆలోచన స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల్లో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికైనా వచ్చిందా ? మరీ ముఖ్యంగా 20 ఏళ్ల పాటు పెత్తనం చెలాయించిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి ఎప్పుడైనా ఈ ఆలోచన వచ్చిందా? మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే నాడు - నేడు కార్యక్రమం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15వేల ప్రభుత్వ పాఠశాలలను మొదటి విడతలో చేర్చి దాదాపు రూ.4వేల కోట్లు ఖర్చుచేసి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చిన వైనాన్ని ఒకసారి క్షేత్రస్థాయికి వెళ్లి ప్రతిపక్ష సభ్యులను చూడమనండి. జూబ్లీహిల్స్‌లో ఉండే వారి ఇళ్లో లేదా కరకట్ట రోడ్డులో ఉండే వారి ప్యాలెస్‌ను చూసుకుంటే సరిపోదు. ఒకసారి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ఉండే క్లాస్ రూమ్స్, బాత్రూమ్స్ చూస్తే, అక్కడ చదువుకుంటోన్న విద్యార్థులకు అనువుగా ఉండే వసతులను చూస్తే అక్కడ ఉండే వాళ్లు ఏ రకంగా సమాధానం చెబుతారో తెలుస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మ.2.40

అధ్యక్షా, ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు గారు కనీసం ఆయన చదువుకున్న పాఠశాల గానీ, కళాశాల గానీ, ఆయన పుట్టి పెరిగిన ప్రాంతాన్ని గానీ అభివృద్ధి చేయాలనే ఆలోచన ఏనాడైనా చేసి ఉంటే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కుప్పంలో ఎందుకు ఆయన కుప్పకూలిపోతాడు? 64 ఎంపీటీసీ సీట్లకు 61 ఎంపీటీసీ సీట్లను వైఎస్ఆర్‌సీపీ గెల్చుకుంటే ఆయన ఏమి సమాధానం చెబుతాడు? కనీసం చంద్రగిరిలో ఆయన చదివిన పాఠశాలను బాగుచేయాలనే ఆలోచన ఆయనకు ఎప్పుడైనా వచ్చిందా? రాజకీయ జన్మను ఇచ్చిన ఇందిరమ్మను మోసం చేశాడు.

ఆ తర్వాత పిల్లనిచ్చి రాజకీయ హోదాను కల్పించిన ఎన్.టి.రామారావు గారిని వెన్నుపోటు పొడిచాడు. చివరకు, రాంబాబు గారు ఏదో అన్నారని బయటకు వెళ్లి వెక్కి వెక్కి ఏడ్చి, జోగి(బదర్స్ లాంటి ఇద్దరు నాయుడు (బదర్స్‌ను తీసుకువచ్చి ముందు పెట్టారు.

(సభలో నవ్వులు)

పాపం అచ్చెన్నాయుడు గారు ఏది మాట్లాడాలన్నాఆయన మాట్లాడడానికి లేదు. మేము పక్కనే ఉంటాము కాబట్టి చూస్తుంటాం. ఏది మాట్లాడాలన్నా బయటకు వెళ్లి చంద్రబాబునాయుడుగారితో ఫోన్‌లో మాట్లాడితే తప్ప ఈయన ఇక్కడి సభలో ఏమీ మాట్లాడలేడు. ప్రతిసారీ బయటకు వెళ్లడమే. పేపర్లు విసరాలన్నా బయటకు వెళ్లాలి, మిమ్మల్ని ఏదైనా అనాలన్నా ఫోన్‌లో మాట్లాడాలి. వారి రాజకీయ భవిష్యత్తు ఏ రకమైన పరిస్థితుల్లో ఉందో ఒక్కసారి వారినే ఆలోచించుకోమని కోరుతున్నాను.

అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారి మరణం తర్వాత గత ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆరోగ్యశ్రీ పథకం ఈ రాష్ట్రంలో ఏ విధంగా కుంటుపడిపోయిందో అందరికీ తెలుసు. గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకంలో కేవలం 1000 ప్రొసీజర్లు ఉంటే, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారు ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 150 శాతం ప్రొసీజర్లను పెంచి నేడు ఆరోగ్యశ్రీ ద్వారా మొత్తం 2500 నుంచి 2600 ప్రొసీజర్ల వరకూ పెంచడం జరిగింది. పేదవారికి ఆరోగ్యపరంగా ఏదైనా ఇబ్బంది వస్తే, వారి ప్రాణాలకు ఏదైనా ముప్పు వాటిల్లితే వారికి అన్ని విధాలుగా భరోసానిచ్చిన నాయకుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వ్యవసాయ రంగానికి దాదాపు రూ.40వేలకోట్లు ఖర్చు పెట్టారు. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ అన్నం పెడుతున్న రైతు బాగుండాలని రైతు భరోసా కేంద్రాల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను మనమంతా చూశాము. మొన్ననే ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి, వ్యవసాయ రంగానికి, వైద్య రంగానికి పెద్ద పీట వేసి ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిధులను కేటాయించడం జరిగింది. దేశం అభివృద్ధి చెందాలంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు, పౌరులకు నైపుణ్యాభివృద్ధిని పెంచాలనే మాటను ఆనాడు మహాత్మాగాంధీ గారు చెప్పారు. ఆ విధంగానే మన రాష్ట్రంలో ఉన్న యువతీ యువకుల్లో నైపుణ్యాభివృద్ధి పెంచితే ఈ రాష్ట్రానికి, దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఆనాడు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని అమలుచేయడం వల్ల లక్షలాది మంది ఇంజనీర్లు, డాక్టర్లుగా మారి ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు అభివృద్ధి చెందుతూ ఉన్నారు. మళ్లీ ఈనాడు పేదవారి పిల్లలకు నైపుణ్యాభివృద్ధి, మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో గొప్ప పథకాలను ముఖ్యమంత్రి గారు అమలు చేస్తుండడం మనమంతా చూస్తున్నాము.

అధ్యక్షా, ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి వంటి మంచి పథకాలను కూడా ప్రతిపక్షం వారు అవహేళన చేస్తున్నారు. ఎందుకంటే, మనం ఇంత మంచి పథకాలను పేదవారి కోసం అమలుచేస్తున్నాము కాబట్టి వారికి భవిష్యత్తులో ఎక్కడ ఓట్లు రావో అనే బాధను వారు

వెలిబుచ్చుతున్నారు. చివరికి వారు ఎంతగా దిగజారిపోయారంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు ఇవ్వొద్దని రిజర్వ్ బ్యాంకు వంటి ఆర్థిక సంస్థలకు లేఖలు వ్రాసిన నీచ చరిత్ర తెలుగుదేశం పార్టీదనే మాటను నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కరోనా వంటి కష్టకాలంలో రోజుకు కనీస కూలి కూడా దొరకనటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అమలుచేస్తోన్న పథకాలు పేదవారి కడుపు నింపుతూ ఉంటే, ఆ పేద వాడి కడుపు కొట్టాలనే నీచమైన బుద్ధి ఆ పార్టీకి తప్ప ఎవరికి ఉంటుందని ఒకసారి ఆలోచించాలని నేను కోరుతున్నాను. ప్రతిపక్షం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా, పేదవాడిని అన్ని విధాలుగా ఆదుకోవాలనే ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో మన ప్రభుత్వం ముందుకు వెళుతోందని నేను గర్వంగా చెబుతున్నాను.

అధ్యక్షా, మా బడ్జెట్, ఒక మంత్రికి పన్నుపోటు వచ్చిందని ఖర్చుపెట్టడానికో, మా ముఖ్యమంత్రి గారు ఇల్లు కట్టుకుంటున్నారు కాబట్టి వారి కుటుంబ సభ్యులంతా ఒక ఫైవ్ స్టార్ హోటల్‌లో ఉండడానికో లేదా పోలవరం ప్రాజెక్టు వద్ద "జయము జయము చంద్రన్న" అనే పాటలు పాడించడానికో లేదా రాజధాని రైతులను సింగపూర్ తీసుకువెళ్లడానికో లేదా గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారి కొడుకు చిల్లర తిండికోసం వృధాగా ఖర్చు చేయడానికో మా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని చెప్పడానికి నేను చాలా గర్వపడుతున్నాను. గత ప్రభుత్వంలో మంత్రిగారు విశాఖపట్నం వచ్చినపుడు విమానాశ్రయంలో చిల్లర తిండి కోసం రూ.25లక్షల బిల్లు చెల్లించారు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలని గౌరవ ఆర్థిక శాఖా మంత్రి గారు సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం ఏదైనా సరే రాబోయే ఎన్నికల కోసం కాదు, రాబోయే తరాల కోసమనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభాపతి అనుమతితో ఒక చిన్న కథ చెబుతాను. మా చిన్నతనంలో చదువుకునే రోజుల్లో "The King and his missing clothes" అనే ఒక స్టోరీని చెప్పారు. ఒక కుట్రకోట అనే సామ్రాజ్యం ఉంది. దానికి చంద్రబాబు అనే ఒక రాజు ఉన్నారు. ఆ చంద్రబాబు రాజు గారికి ఇద్దరు మంత్రులు ఉన్నారు. ఆ మంత్రుల్లో ఒకరు రాధాజీ, మరొకరు రాజాజీ. వారిద్దరు ఏమి చెబితే అది రాజు గారికి వేదం, అదే శాసనం. ఒక రోజు చంద్రబాబు రాజు గారి రాజ్యానికి ఒక ఉత్సాహవంతమైన యువకుడు వచ్చి, రాజుగారి కోసం బ్రహ్మాండమైన ఒక బంగారు గౌను కుడతాను, నాకు అవకాశం ఇవ్వాలని అడిగాడు. అక్కడ ఉన్న రాధాజీ, రాజాజీ ఏమిటి ఆ గౌను ప్రత్యేకత అని అడిగారు. ఏమీ లేదు, తెలివైన వారికి తప్ప, తెలివితక్కువ వారికి ఆ గౌను వేసుకున్నట్లు కనపడదని, తెలివైన వారికి మాత్రమే నేను కుట్టిన బంగారు గౌను కనపడుతుందని ఆ యువకుడు చెప్పాడు. ఇదేదో బాగుంది, మనం కూడా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజల తెలివితేటలు తెలుసుకుందామని మన రాజుగారికి ఈ విధమైన

గౌను కుట్టిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో రాధాజీ, రాజాజీ ఇరువురూ చంద్రబాబు రాజుగారి వద్దకు వెళ్లి రాజుగారూ రాజుగారూ, తెలివైన వారికి మాత్రమే కనపడే ఒక బ్రహ్మాండమైన బంగారు గౌను కుడతానని ఒక యువకుడు చెప్పాడు. మీరు అంగీకరిస్తే మీ కోసం దానిని కుట్టిద్దామని మంత్రులు చెప్పారు. సరే ఆ బంగారు గౌను కోసం అగ్రిమెంట్ చేసుకోమని రాజుగారు చెబితే వారు అగ్రిమెంట్ చేసుకుంటారు.

మ.2.50

అగ్రిమెంట్ చేసుకొని వారం రోజుల సమయం ఇచ్చిన తరువాత మధ్యలో రాధాజీకి సందేహం కలిగి ఏమి జరుగుతుందో చూద్దామని వెళితే పెద్ద శబ్దాలు వస్తుంటాయి. కిటికీలో నుండి చూస్తే ఏమీ కనపడదు. మనం తెలివైన వాళ్లం కనపడలేదని చెబితే ఎలా.. కనపడుతుందని చెప్పాలనుకొని రాజు గారి దగ్గరకు వెళతారు. రాజు గారు మీ గౌను బ్రహ్మాండంగా కుడుతున్నారు, మీకు ఆ గౌను బ్రహ్మాండంగా ఉంటుందని చెబుతారు. అగ్రిమెంట్ చేసుకున్న వ్యక్తి వారం తరువాత ఒట్టి చేతులతో గౌను లేకుండా వస్తారు. రాజాజీ, రాధాజీ ఇద్దరు రాజు గారి దగ్గరకు వెళ్లి మీ గౌను బ్రహ్మాండంగా ఉంది అని చెబుతారు. రాజు గారు కూడా నేను గౌను కనపడలేదు అంటే ప్రజలంతా నాకు తెలివి తక్కువ అనుకుంటారేమోనని నేను గౌను వేసుకున్నట్లే అనుకుంటారు. కాని గౌను ఉండదు. రాజాజీ, రాధాజీ ఇద్దరూ రాజు గారూ మీ గౌను బ్రహ్మాండంగా ఉంది అని చెబుతుంటారు. ఆ రాజుగారు ఏనుగును వాహనంగా చేసుకుని రాజ్యం మీదకు బయలు దేరుతారు. రాజుగారు ఏనుగు మీద బట్టలు లేకుండా వెళుతుంటే ప్రజలంతా ఛీ కొడతారు.

ఆ విధంగా ఈ రోజున చంద్రబాబు నాయుడు గారిని బట్టలు లేకుండా తిప్పుతుంటే ఆయన నాకు బట్టలు లేవని తెలుసుకోకుంటే ఎలా అధ్యక్షా! నాది 40 సంవత్సరాల ఇండస్ట్రీ, నేను తెలివైన వాడినని అనుకుంటున్నారు. బంగారు గౌను వంటి అధికారం వారికి లేకపోయినా ఈ రాష్ట్రంలో అధికారం లేకపోయినా, ప్రజలు అధికారం ఇవ్వకపోయినా రాధాజీ, రాజాజీ ఇద్దరు మనకున్నారు కదా వారు కల్తీ సారా అని చెప్పినా నిజమే, మరొకటని చెప్పినా నిజమేనంటూ ఆయన బట్టలు లేకుండా తిరగడం అంటే ఏమి చేస్తాం అధ్యక్షా, ఇటువంటి ప్రతిపక్ష నాయకుడు ఉన్నందుకు మనం ఏం చెయ్యాలి? ఈ రాష్ట్రంలో ఇటువంటి ప్రతిపక్ష నాయకుడు ఉన్నందుకు బాధపడుతున్నాను. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ఏ నిర్ణయం తీసుకున్నా ఎన్నికల కోసం కాదు, భవిష్యత్ తరాల వారి కోసమే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER):అమర్‌నాథ్ గారూ.. మీరు ముగింపు చెప్పడం మర్చిపోయారు. రాజు గారు ఏనుగు మీద వెళుతుంటే, పెద్ద వారంతా, ఎందుకులే రాజుగారికి బట్టలు

లేవని అనాలి, మనకెందుకులే అనుకుంటే రాజుగారి ఒంటిపై బట్టలు లేవని చిన్న పిల్లలు అన్నారు. వారికి తెలియదు కదా! రాజుగారికి ఆయన చేస్తున్నది వెధవపని అని అప్పుడు తెలిసింది.

(సభలో నవ్వులు)

Now, the House is adjourned to meet again at 9.00 am tomorrow.

(The House then adjourned at 2.53.pm to meet again at 9.00am on Tuesday, the 15th March, 2022)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”